ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
సోమవారం 31 ఆగస్టు 2026 | సంపుటి: 1 | సంచిక: 75 | పేజీలు 12 | వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## రష్యా రిఫైనరీపై
# ఉక్రెయిన్ డ్రోన్ దాడి



రష్యా లోని పలు ప్రాంతాలపై ఉక్రెయిన్ డ్రోన్లతో విరుచుకుపడింది. కిరిషి ప్రాంతంలోని ఒక చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి చేయడంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గతంలో ఇదే కర్మాగారాన్ని కీవ్ తీవ్రంగా దెబ్బతీయడంతో మాస్కో తిరిగి పునరుద్ధరించింది.

- న్యూఢిల్లీ, (సింగిడి) 2



## సైప్రస్‌లో..
# భారీ పడవ ప్రమాదం
270 మందితో వెళ్తున్న పడవ బోల్తా 2

# ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం

**ఇరుదేశాల బంధం బలోపేతం.. వికసిత్ భారత్ - యాంగీ ఉజ్జెకిస్థాన్ లక్ష్యంగా దేశాధినేతల కీలక చర్చలు**

**వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారానికి భారత్ ఇరుదేశాల అంగీకారం**

భారత్– ఉజ్బెకిస్థాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇరు దేశాల సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచడం ఎంతో సంతోషంగా ఉందని వెల్లడించారు. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు మోదీ రెండు రోజుల పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది. అంతకుముందు ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ, ఇంధన రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. 'వికసిత్ భారత్', 'యాంగీ ఉజ్బెకిస్థాన్' అనే ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామని ఇరు దేశాధినేతలు ప్రకటించారు. మరో 2 రోజుల్లో ఉజ్బెకిస్థాన్ 35వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనున్న సందర్భంగా ఆ దేశ ప్రజలకు మోదీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.

- న్యూఢిల్లీ, ఆగస్టు 30 (సింగిడి) 2



## మాదకద్రవ్య రహిత సమాజం కోసం
# ప్రతినబూనాలి
మన్ కీ బాత్ లో యువతకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ

క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవిత ను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలని యువతకు పిలుపునిచ్చారు. ఎలాంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కాకుండా దూరంగా ఉండేలా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగాహన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్‌లకు సూచించారు.

- న్యూఢిల్లీ, ఆగస్టు 30 (సింగిడి) 2





## అజామాబాద్ ప్రభుత్వ భూమిని
# ఆయిల్‌ఫెడ్‌కు ఇవ్వాలి
ముఖ్యమంత్రికి హరీశ్ రావు లేఖ

**అజామాబాద్‌లో రూ.500 కోట్ల విలువైన భూమిని**
**రూ.87కోట్లకే కట్టబెడుతున్నారని హరీశ్‌రావు ఆరోపణ** 2
**రూ.87 కోట్లు చెల్లించేందుకు ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉందని లేఖ**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు, అజామాబాద్‌లో సుమారు రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.

హైదరాబాద్, ఆగస్టు 30 (సింగిడి)

## పదవుల కోసం హరీష్ రావు
# నీచ రాజకీయాలు
కేసీఆర్‌పై సైతం క్షుద్రపూజలు: మంత్రి పొంగులేటి కౌంటర్ 2



తెలంగాణలో మంత్రి పొంగులేటి వర్సెస్ బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నట్లుగా విమర్శలు, ఆరోపణలు కొనసాగుతున్నాయి. తనపై ఆరోపణలు చేయడంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

హైదరాబాద్, ఆగస్టు 30 (సింగిడి)

## వియ్యంకుల విపరీతం..
# ఎన్ని కేసులైనా మారని శీలం
**హుజురాబాద్‌లో పిడిఎస్ దందా | గవర్నమెంట్‌కే సవాల్**



**శీలం అంటే అత్యంత గౌరవంగా కాపాడుకోవాల్సిన మానవ ఆస్తి. కానీ అలాంటి పదాన్ని ఇంటి పేరుగా పెట్టుకున్న ఆ వ్యక్తి మాత్రం ఆస్తి కోసం ఎంతకైనా తెగిస్తున్నాడు. ఆయన తన వియ్యంకునితో కలిసి కోట్లాది రూపాయల అక్రమ దందా నడిపిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్రమంతటా స్పెషల్ ఆపరేషన్స్ జరుగుతున్నప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు కనబడడం లేదు. యథావిధిగా బియ్యాన్ని సేకరిస్తూ దర్జాగా ఆస్తులు కూడ పెట్టుకుంటున్నాడు. ఎన్నిసార్లు దొరకబట్టి చర్యలు తీసుకున్నా వారి వైఖరిలో మార్పు రావడం లేదు. లక్షలాది రూపాయలు అక్రమంగా తినమరిగిన తాను తన వియ్యంకుడితో కలిసి దుర్మార్గంగా పిడిఎస్ రైస్ వ్యాపారం కొనసాగిస్తూనే ఉన్నారు.**

**జమ్మికుంట, ఆగస్టు 30 (సింగిడి)**

హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామంలోని 'తిరుమల ఇండస్ట్రీస్' రైస్ మిల్లుపై టాస్క్ ఫోర్స్ పోలీసులు, సివిల్ సప్లై అధికారులు ఆదివారం తెల్లవారుజామున ఐదు గంటలకు ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భారీ ఎత్తున నిల్వ ఉంచిన సుమారు 340 టన్నుల రేషన్ బియ్యాన్ని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

**పట్టుబడినా మారని వైఖరి.**

మిల్లు యజమాని ఉపేందర్ కు సమీప బంధువైన శీలం శ్రీనివాస్ అనే వ్యాపారి ఈ అక్రమ దందాకు సూత్రధారిగా వ్యవహరిస్తున్నట్లు విచారణలో తేలింది. గతంలో హుజురాబాద్ ప్రాంతంలోని బోర్నపల్లిలో గల వరుణ్ ఇండస్ట్రీస్, మహాలక్ష్మి ఇండస్ట్రీస్ లో అక్రమ బియ్యం రవాణా చేస్తూ అధికారులకు పట్టుబడగా కేసులు నమోదు అయ్యాయి. గతంలో పదుల సార్లు కేసులు నమోదైనప్పటికీ శ్రీనివాసులో ఎలాంటి మార్పు లేకుండా యదేచ్ఛగా రేషన్ బియ్యాన్ని కొని రీసైక్లింగ్ చేస్తూ తన దందాను కొనసాగిస్తూ వస్తున్నాడు.




జమ్మికుంట, ఇల్లంతకుంట, హుజురాబాద్ మండలాల్లో ఈ రేషన్ బియ్యాన్ని సేకరించినట్లు ట్రాలీ డ్రైవర్లు వెల్లడించారు.

హుజురాబాద్ మండలంలోని ఇప్పల నరసింగాపూర్ గ్రామ రేషన్ డీలర్ నుంచి రేషన్ బియ్యం తీసుకొచ్చినట్లు ట్రాలీ డ్రైవర్ తిరుపతి సురేష్ వెలడించాడు. ఆయా గ్రామాల్లోని రేషన్ డీలర్లు, స్థానిక చిన్న వ్యాపారుల నుంచి ఈ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరిస్తున్నారు. అనంతరం ఆ బియ్యాన్ని తిరుమల ఇండస్ట్రీస్ కు తరలించి, రీసైక్లింగ్ చేసి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్ ) కింద ప్రభుత్వానికి లెక్క చూపిస్తూ భారీ మోసానికి పాల్పడుతున్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

**రెండు ట్రాలీలు సీజ్..**
**డ్రైవర్లు అదుపులోకి..**

తనిఖీల సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా పరదాలు కప్పి మిల్లుకు తరలిస్తున్న సుమారు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడుతో ఉన్న రెండు ట్రాలీలను అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ట్రాలీ డ్రైవర్లు తిరుపతి సురేష్, అంగిడి తిరుపతిలను సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ పోలీసులు, సివిల్ సప్లై అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో బియ్యం నమూనాలను సేకరించిన అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ వ్యవహారంలో ప్రమేయమున్న డీలర్లు, రేషన్ దందా చేస్తున్న శీలం శీను అనే వ్యాపారితోపాటు, ఇండస్ట్రీ యజమాని ఉపేందర్ పై కేసులు నమోదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. లోతుగా విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు, భారీగా రేషన్ బియ్యం నిల్వలు బయటపడే అవకాశముందని టాస్క్ ఫోర్స్ అధికారులు భావిస్తున్నారు.



## 30 ఏళ్ల వెలిగొండ కలను
# నిజం చేస్తున్నాం

**మార్కాపురంలో కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోంది: చంద్రబాబు**
**నల్లమల కొండల గుండా నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలు**
**తొలి దశలో లక్షలాది మందికి సాగు, తాగునీటి ప్రయోజనం**
**వెలిగొండ పండుగ వద్ద కలుద్దామంటూ ప్రజలకు పిలుపు** 2

## రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు
# అభివృద్ధి చేస్తున్నాం
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు**
**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**
**రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు వెల్లడి** 2



రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను చేపట్టారు. ఈ అభివృద్ధి పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచనలు చేశారు.

హైదరాబాద్, ఆగస్టు 30 (సింగిడి)




# నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం
సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరు
కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించిన పరీక్ష 2

## అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై
# వచ్చే నెలలో స్పష్టత
రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చింది వాస్తవమే

**రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్** 2
**కాంగ్రెస్ ఒక మహాసముద్రమని, అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ ఉంటుందని వ్యాఖ్య**



తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమయంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు. పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది.

హైదరాబాద్, ఆగస్టు 30 (సింగిడి)

# నేపాల్ జల విలయం
788 దాటిన మృతుల సంఖ్య 2

పొరుగు దేశం నేపాల్ లో భారీ వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. భోటేకోశి నది కి ఆకస్మికంగా వచ్చిన వరదల కారణంగా సంభవించిన ఈ జల ప్రళయంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నది. నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇప్పటి వరకు 788కి పైగా మృతదేహాలను వెలికితీశారు. మరో 2,498 మంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విపత్తు పర్యాటకులపైనా తీవ్ర ప్రభావం చూపింది.



- న్యూఢిల్లీ, ఆగస్టు 30 (సింగిడి)



### రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు
# అభివృద్ధి చేస్తున్నాం

రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకం : ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు.
ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం : చేవెళ్లలో హైదరాబాద్ బీజాపూర్ రహదారి రోడ్డు పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రోడ్డు పనుల్లో ఆలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు వంకర టింకర్లు ఉండడంతో భూసేకరణ సమయంలో పరిశీలించలేదా అని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా హెచ్చుగా ఉండటంతో ఒకవైపు సర్వీస్ రావడం, మరోవైపు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తడబడడంతో హైదరాబాద్ బీజాపూర్ రోజువారి పనుల విషయంలో సమీక్షా సమావేశం నిర్వహించి రైతులు, స్థానికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మనీషా అనంత్ రెడ్డి, శైలజా రెడ్డి తదితరులు ఉన్నారు.

### రష్యా రిఫైనరీపై
# ఉక్రెయిన్ డ్రోన్ దాడి

మరికొద్ది రోజుల్లో కర్మాగారంలో పనులు తిరిగి ప్రారంభం అవ్వాల్సి ఉండగా ఈ దాడి జరగడం గమనార్హం. రోజుకు 4,00,000 బ్యారెళ్ల సామర్థ్యం గల ఈ ప్లాంట్ డీజిల్, గ్యాసోలిన్, ఫ్యూయల్ ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తుంది.
ఉక్రెయిన్ ప్రయోగించిన దాదాపు 494 డ్రోన్లను విజయవంతంగా కూల్చేసినట్లు రష్యా వెల్లడించింది. ఈ నెలలో 20కి పైగా రిఫైనరీలపై ఉక్రెయిన్ దాడులు చేసినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌కు సరఫరాను కొనసాగించడానికి.. డీజిల్ ఎగుమతులపై నిషేధాన్ని పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దాడులకు ప్రతిస్పందనగా ఉక్రెయిన్ ఇంధన కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది. వరుస దాడులు కొనసాగుతుండడంతో రష్యాలో గ్యాసోలిన్ కొరత ఏర్పడింది.
అమెరికా వ్యాపారంలో పెంటగాన్‌కు పిడికెడు : వెనుజువెలా చమురులో వాటా.. మరోవైపు శనివారం తెల్లవారుజామున కీవ్‌పై మాస్కో దాడి చేయడంతో.. పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన గిడ్డంగిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 38మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోవడంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. పేలుడు పరికరాలను గుర్తించి, నిర్వీర్యం చేయడానికి పైరోటెక్నిక్ బృందాలు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.

# సైప్రస్‌లో.. భారీ పడవ ప్రమాదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 30 (సింగిడి)**

సైప్రస్‌లో పడవ ప్రమాదం చోటుచేసుకుంది. ఉత్తర సైప్రస్‌లోని కైరేనియా నుంచి తుర్కియేలోని టౌచుకు సుమారు 270 మంది ప్రయాణికులతో వెళ్తుండగా బోల్తా పడింది. వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు.. దాదాపు 159 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగాయి. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని కైరేనియా మేయర్ మురాత్ సెన్‌కుల్ వెల్లడించారు. మరోవైపు, ఈ ఘటనలో భారీ ప్రాణనష్టం జరిగినట్లు స్థానిక మీడియా పేర్కొంది. కోస్టు గార్డుకు చెందిన పడవలు, హెలికాప్టర్లు సహా ప్రయాణికుల పడవలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. బాధితులను ఆసుపత్రులకు చేర్చేందుకు తీరంలో అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. అయితే, ప్రమాద సమయంలో పడవలో కచ్చితంగా ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత లేదు.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలి



మన్ కీ బాత్ 137వ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఈ మేరకు యువతకు దిశానిర్దేశం చేశారు. 'మాదకద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం యావత్తూ కలిసి రావాలని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం అక్కున చేర్చుకుని గౌరవించాలన్నారు. సమాజ మద్దతు, యోగ, ధ్యానం, దృఢచిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా మత్తు పదార్థాలకు దూరం కావచ్చన్నారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో యువత పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని పేర్కొన్నారు. వీధి వ్యాపారుల కోసం తీసుకువచ్చిన 'పీఎం స్వనిధి యోజన' లక్షలాది మంది మహిళలకు ఉపయోగపడుతోందని మోదీ పేర్కొన్నారు. దీని ద్వారా దాదాపు 46 శాతం మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ.. ఆదాయాన్ని పెంచుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు.

# అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత

పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

# నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం

**న్యూఢిల్లీ (సింగిడి)**



నీట్ పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు వైద్య ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) సంస్థ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించారు. అయితే, రాజస్థాన్‌లోని జైపూర్‌లో 2 పరీక్ష కేంద్రాల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు.
విద్యుత్ అంతరాయంతో పరీక్షలు సజావుగా జరగలేదని, తిరిగి సెప్టెంబర్ 5న పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 గంటలకు రీ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నాయి. పరీక్షా కేంద్రం, సవరించిన అడ్మిట్ కార్డులతో సహా తదుపరి వివరాలు విడిగా తెలియజేస్తామని ప్రకటించాయి. రీ షెడ్యూల్ చేసిన పరీక్ష కేంద్రాల్లో దాదాపు 300 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. తమిళనాడు, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు నగరాల్లోని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉన్నత వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.

**రాజస్థాన్‌లో పరీక్షకు విద్యుత్ అంతరాయం**

సాంకేతిక సమస్యల కారణంగా పరీక్షకు అంతరాయం కలిగిందని ఆరోపిస్తూ, సీతాపురలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. "నేను పరీక్ష రాయడానికి ఇక్కడికి వచ్చాను. పరీక్ష మొదలవ్వకముందే సిస్టమ్ పదేపదే ఆగిపోతూ వచ్చింది. రెండు నిమిషాలు పనిచేసి, ఆ తర్వాత ఆగిపోయింది. ఇలా కనీసం 20 సార్లు జరిగింది. కొద్ది సేపటికి పనిచేస్తుందేమోనని అనుకున్నాం. కానీ అది పనిచేయలేదు" అని విష్ణు శర్మ అనే అభ్యర్థి ఆందోళన వ్యక్తం చేశారు.
తమ వద్ద భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నప్పుడు, దేశంలోనే అతిపెద్ద పరీక్షల్లో ఒకటైన దీనికి సరైన సదుపాయాలను కల్పించలేరా? అని అభ్యర్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి బాధ్యత వహించడానికి ఎవరూ సిద్ధంగా లేరని, పరీక్షను కేవలం తమ కేంద్రంలోనే మళ్లీ నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిని రద్దు చేసి దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**'విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం'**

మరోవైపు, ఈ ఘటనపై పోలీసు అధికారి లలిత్ శర్మ స్పందించారు. "సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడం వల్లే పరీక్ష సజావుగా సాగలేదని తెలుస్తోంది. కొందరి కంప్యూటర్లు పనిచేయగా మరికొందరివి పనిచేయకపోవడంతో పరీక్షకు అంతరాయం కలిగింది. పరీక్ష, నిర్వహణ తీరుపై విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం వారితో చర్చిస్తూ, నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయం గురించి పరీక్ష నిర్వహణ సంస్థతో ఉన్నతాధికార స్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నాయి" అని తెలిపారు.

**నీట్ యూజీ పేపర్‌లీక్ వివాదం**

ఇదిలా ఉండగా, 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) మే 3న పెన్-అండ్-పేపర్ విధానంలో నిర్వహించిన నీట్ యూజీ 2026, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేశారు. అనంతరం, జూన్ 21న రీ టెస్ట్ నిర్వహించారు. అయితే పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, ఫలితంగా కొంత మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీ నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చింది. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించారు. పరీక్షల్లో సంస్కరణలు తీసుకొస్తామని ప్రభుత్వం పేర్కొంది. పేపర్‌లీక్‌లో బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చింది.

# ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం

భారత్‌– ఉజ్బెకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి 15 ఏళ్లు పూర్తవుతున్న శుభ సందర్భంలో, ఇరు దేశాల సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నిర్దిష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ఇరు దేశాలు కలసి ముందుకు సాగుతాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌లో 'యోగా ఫెడరేషన్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్' ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా సెషన్‌లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఉజ్బెకిస్థాన్‌లో యోగాకు విశేష ఆదరణ ఉందని, ఇది రెండు దేశాల ప్రజలు, సంస్కృతులను ఏకం చేస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. అంతకుముందు నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్ విమానాశ్రయంలో ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా యాంగి ఉజ్బెకిస్థాన్ పార్కును సందర్శించిన ప్రధాని, అక్కడి స్వాతంత్ర్య స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం ప్రవాస భారతీయలతో మోదీ సమావేశమయ్యారు. ప్రవాసులు అందించిన ఆప్యాయత తనను ఎంతగానో ఆకట్టుకుందని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రవాసులు ప్రదర్శించిన కథక్, అండిజాన్ పోల్కా నృత్యాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఉజ్బెకిస్థాన్‌లోని అధికారిక కార్యక్రమాల అనంతరం మోదీ కిర్గిజిస్థాన్ చేరుకుంటారు. బిష్కెక్ నగరంలో జరగనున్న షాంఘై

### పదవుల కోసం హరీష్ రావు
# నీచ రాజకీయాలు

పదవులు, స్వార్థ ప్రయోజనాల కోసం హరీష్ రావు ఎంత నీచానికైనా దిగజారతారని తెలంగాణ ప్రజలందరికీ స్పష్టంగా తెలుసని అన్నారు. గతంలో యువకులను రెచ్చగొట్టి శవ రాజకీయం చేశారని, ఆ తర్వాత మంత్రి పదవిని అడ్డుపెట్టుకుని అనైతికంగా ఆసుపత్రులతో పాల వ్యాపారాలు నడిపారని ఆరోపించారు. సొంత పార్టీని కబ్జా చేసేందుకు కేసీఆర్‌పై క్షుద్రపూజలు చేయించారంటూ స్వయంగా ఆయన కుమార్తె కవిత చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, హరీష్ రావు వ్యక్తిత్వం ఎలాంటిదో ఇది స్పష్టం చేస్తోందన్నారు. తనపై ఉన్న అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు, ప్రతిరోజూ పెయిడ్ సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి హరీష్ రావు ప్రయత్నిస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రజలు ఆయన మాటలను నమ్మరని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో జరిగిన దొరల దోపిడీని ఖచ్చితంగా బయటకు తీస్తామని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ గుడిసెలు లేని తెలంగాణను నిర్మించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ నేత హరీష్ రావు చేసే కుట్రలు ఈ సంకల్పాన్ని అడ్డుకోలేవని స్పష్టం చేశారు. ఎన్ని అపవాదులు మోపినా కాంగ్రెస్ ప్రభుత్వం తన సంక్షేమ, అభివృద్ధి లక్ష్యాల నుంచి వెనక్కి తగ్గదని తేల్చి చెప్పారు.
సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలాంటి రియల్టర్ల చేతిలో తెలంగాణ రాష్ట్రం చిన్నభిన్నమవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పేదలు, రైతుల భూములను 22A నిషేధిత జాబితాలో చేర్చి ప్రభుత్వం వారి కడుపు కొడుతోందని మండిపడ్డారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాధితుల సమావేశంలో హరీష్ రావు మాట్లాడారు. ఎలాంటి దరఖాస్తులు లేకుండానే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి నివాస గృహాలను రాత్రికి రాత్రే 22A జాబితా నుంచి తొలగించారని, అదే రీతిలో రాష్ట్రంలోని సామాన్యులు, రైతుల భూములను కూడా తక్షణమే ఆ జాబితా నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు.
కమీషన్ల కోసం భూములను నిషేధిత జాబితాలో చేర్చి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వేలాది ఎకరాల భూములను ఇబ్బందుల్లో నెట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 98 శాతం భూ సమస్యలను పరిష్కరించామని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న మాటలు అబద్ధమన్నారు. ఒక్క పటాన్‌చెరు నియోజకవర్గంలోనే 53 వేల ఎకరాలు, లక్షలాది ఇళ్లు ఇప్పటికీ 22A జాబితాలో ఎలా ఉన్నాయో చెప్పాలని ప్రశ్నించారు. వారంలోగా పటాన్‌చెరులోని 50,560 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించకపోతే, బాధితులతో కలిసి సంగారెడ్డి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హరీశ్ రావు హెచ్చరించారు.

### అజామాబాద్ ప్రభుత్వ భూమిని
# ఆయిల్‌ఫెడ్‌కు ఇవ్వాలి

ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలిన రేవంత్ సర్కార్, రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిందని హరీశ్ ఆరోపించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అజామాబాద్‌లో ఉన్న రూ.500 కోట్ల విలువైన ఆయిల్‌ఫెడ్ భూమిని ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడం సరికాదన్నారు. బహిరంగ మార్కెట్లో రూ.500 కోట్లు పలికే భూమిని, కేవలం రూ.87 కోట్లకే ఓ ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టే భారీ కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు.
ఆయిల్ ఫెడ్‌కు ఎందుకివ్వరు? : ఆ రూ.87 కోట్లు చెల్లించడానికి సొంత ప్రభుత్వ సంస్థ ఆయిల్ ఫెడ్ సిద్ధంగా ఉన్నా వారిని కాదని ప్రైవేట్ వ్యక్తికి అప్పగించడం వెనుక ఉన్న కుంభకోణం ఏంటని హరీశ్ ప్రశ్నించారు. మూడు దశాబ్దాలుగా ఆయిల్ ఫెడ్ ఆధీనంలో ఉన్న 3 ఎకరాల 23 గుంటల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తుందన్నారు. 1987లో సుప్రీంకోర్టు ప్రైవేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చిందన్న హరీశ్ కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు కోర్టు తీర్పులనే తుంగలో తొక్కుతున్నారని లేఖలో మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏనాడూ ప్రైవేట్ శక్తులకు తలొగ్గకుండా వందల కోట్ల ప్రభుత్వ ఆస్తిని కాపాడినట్లు పేర్కొన్నారు.
మహా పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం : ఇది ఒక్క అజామాబాద్ భూమి కథే కాదని, కోకాపేట, రాయదుర్గం, గచ్చిబౌలిలోనూ కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ దందానే నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఇలా స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో గుడికి, బడికి, చివరికి స్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దు చేసి, ఆ భూమిని ఆయిల్ ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సొత్తును ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ఈ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు మహా పోరాటం చేస్తామని లేఖలో హెచ్చరించారు.



# నేపాల్ జల విలయం

589 మంది విదేశీయులతో సహా మొత్తం 753 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విషయాన్ని నేపాల్ పర్యాటక శాఖ శనివారం సాయంత్రం ప్రకటించింది. ఈ ఆకస్మిక వరదల వల్ల రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. అనేక జలవిద్యుత్ ప్రాజెక్టులు, రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. బాధితులను ఆదుకోవడానికి సహాయక సామగ్రిని విరాళంగా ఇవ్వాలని స్థానిక సంస్థలు, ప్రజలను ఖాట్మండు జిల్లా యంత్రాంగం కోరినట్లు జిన్హువా వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్నది. ఈ కష్టకాలంలో నేపాల్‌కు అండగా నిలుస్తున్న భారత్ సహాయక చర్యలను మరింత ముమ్మరం చేసింది. తాజాగా నాలుగో విడతగా 11 టన్నుల సహాయక సామగ్రితో కూడిన C-130 విమానాన్ని నేపాల్‌కు పంపినట్లు భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. ఈ విమానంలో గాలింపు చర్యల కోసం ప్రత్యేక సాంకేతిక బృందం, వారి పరికరాలు, మృతదేహాల గుర్తింపు కోసం ఫోరెన్సిక్ నిపుణులు, వారికి అవసరమైన డీఎన్ఏ విశ్లేషణ కిట్లు ఉన్నాయని జై శంకర్ 'ఎక్స్' లో వెల్లడించారు. వీటితోపాటు దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, టార్పాలిన్లు, ప్లాస్టిక్ షీట్లు, పరిశుభ్రత కిట్లు వంటివి కూడా పంపినట్లు వివరించారు. ఇప్పటికే 230 అడుగుల పొడవైన మాడ్యులర్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పరికరాలతో 16 ట్రక్కులు నేపాల్‌కు చేరుకున్నాయని, మరో ఏడు బెయిలీ వంతెనల నిర్మాణానికి కూడా త్వరలో సామగ్రిని సరఫరా చేస్తామని జైశంకర్ తెలిపారు. వీటిని నిర్మించేందుకు సాంకేతిక బృందాలు కూడా త్వరలో అక్కడికి చేరుకుంటాయన్నారు. ఇప్పటివరకు మొత్తం 68.5 టన్నుల సహాయక సామగ్రిని విమానాల ద్వారా ఖాట్మండుకు తరలించినట్లు విదేశాంగ శాఖ పేర్కొన్నది. నేపాల్‌లో సహాయక చర్యలకు తమ మద్దతు కొనసాగుతుందని భారత్ స్పష్టంచేసింది.

### హైదరాబాద్‌లో రూ.183 కోట్ల
# భారీ జీఎస్టీ స్కామ్

**హైదరాబాద్, ఆగస్టు 30 (సింగిడి)**

హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ వ్యాపార సంస్థకు చెందిన జీఎస్టీ ఖాతాను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు, ఏకంగా రూ.183.61 కోట్ల విలువైన నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ మోసం వెనుక వ్యవస్థీకృత ముఠా హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

**అసలేం జరిగిందంటే..!**

నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన నిఖిల్ రెడ్డి, అనంతరెడ్డి అనే సోదరులు హయత్‌నగర్‌లో 'యుక్తా ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్' పేరుతో వ్యాపారం చేస్తున్నారు. ఆగస్టు 3న ఆ సంస్థ అకౌంటెంట్, జీఎస్టీ పోర్టల్‌లో లాగిన్ అయ్యేందుకు ప్రయత్నించగా సాధ్యపడలేదు. లాగిన్ వివరాలు (క్రెడెన్షియల్స్) తప్పుగా ఉన్నాయని సందేశం వచ్చింది. అనుమానంతో పరిశీలించగా, జులై 23వ తేదీనే గుర్తుతెలియని వ్యక్తులు తమ కంపెనీ జీఎస్టీ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీని మార్చేసినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని యజమానులకు తెలియజేశారు. చార్టర్డ్ అకౌంటెంట్ సలహా మేరకు వారు జీఎస్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు జోక్యం చేసుకుని ఖాతాలోకి లాగిన్ అయిన తర్వాత అసలు మోసం బయటపడింది. ఖాతాను హ్యాక్ చేసిన దుండగులు, దాని ద్వారా రూ.183.61 కోట్ల విలువైన 730 నకిలీ ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులు సృష్టించినట్లు తేలింది. ధన్‌శ్రీ ఎంటర్‌ప్రైజెస్, ట్రస్ట్ ట్రేడర్స్, హిందుస్థాన్ ట్రేడర్స్ వంటి పలు సంస్థల పేర్లతో ఈ నకిలీ బిల్లులను తయారు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పొంది, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడమే ఈ మోసం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని తెలుస్తోంది.

**విచారణలో కీలక అంశాలు**

ఈ కేసులో నేరగాళ్లు అనుసరించిన విధానం అధికారులను సైతం ఆశ్చర్యపరిచింది. సాధారణంగా జరిగే మోసాల్లా నకిలీ జీఎస్టీ నంబర్‌ను సృష్టించకుండా, ఇప్పటికే వ్యాపారం చేస్తున్న అసలైన సంస్థ ఖాతానే లక్ష్యంగా చేసుకున్నారు. ఖాతాను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, దాని ద్వారా భారీగా నకిలీ లావాదేవీలు జరిపారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరున్నారు? ఈ ఫేక్ బిల్లుల ద్వారా ఎంత మొత్తం క్లెయిమ్ చేశారు? వాస్తవంగా ప్రభుత్వానికి ఎంత నష్టం వాటిల్లింది? అనే కోణాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఓ వ్యవస్థీకృత సైబర్ ముఠా ప్రమేయం ఉన్నట్లు బలంగా అనుమానిస్తున్నారు



### తియ్యటి మాటలు
# చెప్పడం మానండి

**మోహన్ భగవత్ వ్యాఖ్యలపై ఒవైసీ రియాక్షన్**

**హైదరాబాద్, ఆగస్టు 30 (సింగిడి)**

భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఎవరైనా అనుకుంటే వారు అసలు... హిందువే కాదని న్యూయార్క్‌లో మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఇది ప్రపంచం ముందు ఒక రకంగా, తమ కార్యకర్తలకు నూరిపోసేందుకు మరొక రకంగా మాట్లాడటం ఆరెస్సెస్‌కు అలవాటైన పాత వ్యూహమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం ఒవైసీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు, ఆ సంస్థ పూర్వ నాయకుల పుస్తకాలలోని సారాంశాన్ని ప్రస్తావిస్తూ ఘాటు విమర్శలు చేశారు

**నిరంతరం అనుమానించాలన్నారు:**

ఆర్ఎస్ఎస్ భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదని ఒవైసీ ఆ సంస్థ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ గాంధీజీ నాయకత్వంలోని 'హిందూ-ముస్లిం ఐక్యత'ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారని ఒవైసీ అన్నారు. ఈ విషయం ఆర్ఎస్ఎస్ ప్రచురించిన ఆయన జీవిత చరిత్రలోనే స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తుందని, 1940లోనే ఎం.ఎస్. గోల్వాల్కర్ ఒకే జెండా, ఒకే నాయకుడు, ఒకే సిద్ధాంతం అని ప్రకటించారని పేర్కొన్నారు. గోల్వాల్కర్ రాసిన 'బంచ్ ఆఫ్ థాట్స్' పుస్తకంలోని ఇంటర్నల్ థ్రెట్స్ అధ్యాయంలో ముస్లింలు, క్రైస్తవులను దేశానికి మొదటి, రెండు ప్రధాన ముప్పులుగా వర్ణించారని, ముస్లింలను నిరంతరం అనుమానించాలని రాశారని ఒవైసీ పేర్కొన్నారు. ఉమ్మడి పౌర స్మృతి (UCC), మతమార్పిడి నిరోధక చట్టాలు, UAPA వంటి చట్టాల పేరుతో మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, 2002 గుజరాత్ అల్లర్లలో ముస్లింలపై జరిగిన హింసను ఈ సందర్భంగా ప్రస్తావించారు. మోహన్ భగవత్ బయటకు ఇలాంటి తియ్యటి మాటలు చెప్పడం మాని తమ పూర్వ నాయకులు హెడ్గేవార్, గోల్వాల్కర్, సావర్కర్ రాసిన పుస్తకాలలోని విషపూరిత అంశాలను ప్రజలకు బహిరంగంగా చదివి వినిపించాలని ఒవైసీ డిమాండ్ చేశారు. అప్పుడే ప్రజలు ఆర్ఎస్ఎస్ అసలు నిజస్వరూపాన్ని అర్థం చేసుకుంటారని విమర్శించారు.

### 30 ఏళ్ల వెలిగొండ కలను
# నిజం చేస్తున్నాం

పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకాశం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందని, మనసుకు ఎంతో సంతోషాన్నిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెలిగొండ కేవలం ఒక ప్రాజెక్టు కాదని, కరవుతో పోరాడిన రైతుకు భరోసా అని, ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత అని, వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తును ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని 'వెలిగొండ పండుగ' వద్ద కలుద్దామంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
31-8-2026



# విద్యా, వైద్యంపై..
# రాష్ట్రవ్యాప్త ఉద్యమం

- ప్రభుత్వాల విధానాలతో విద్యలోనూ అసమానతలు
- ఈ రెండు పూర్తిగా ప్రభుత్వరంగంలో ఉండాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 30 (సింగిడి):** నాణ్యమైన విద్య వైద్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రగతి నగర్ లోని లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "విద్యాహక్కు – ప్రభుత్వాల బాధ్యత" అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వాల విధానాలతో పేద, ధనిక వర్గాల మధ్య విద్యలో కూడా అసమానతలు ఏర్పడుతున్నాయన్నారు. కాబట్టి విద్య వైద్య రంగాలు పూర్తిగా ప్రభుత్వ రంగంలో ఉండాలని డిమాండ్ చేశారు. ఈ రెండు రంగాల్లోని కార్పొరేట్ శక్తులు నేడు రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగాయన్నారు. వీటిని ప్రైవేట్ పరం చేయడం వల్ల కార్పొరేట్ శక్తులు వేలకోట్ల రూపాయలు దోచుకునేందుకు ప్రభుత్వమే అవకాశం కల్పిస్తుందని విమర్శించారు. విద్యపై 15 శాతం వెచ్చిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది శాతం కూడా ఖర్చు చేయడం లేదన్నారు. కొఠారి కమిషన్ నివేదిక ఆధారంగా ఆరు శాతం ఖర్చు పెట్టాల్సిన కేంద్రం మూడు శాతం కూడా దాటడం లేదన్నారు. దీంతో పేద, ధనిక వర్గాల మధ్య అన్ని రకాల వ్యత్యాసాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా గ్రామపంచాయతీలో ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలో జూనియర్, నియోజకవర్గంలో డిగ్రీ, జిల్లాలో పీజీ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు భిన్నంగా ఎనిమిది వేల పాఠశాలల మూసివేతకు రాష్ట్ర ప్రభుత్వం, లక్ష పాఠశాలల మూసివేతకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నాయని ఆవేదన విమర్శించారు. ప్రభుత్వాలు విద్య రంగం నుండి తప్పుకోవడం వల్లనే నిరుద్యోగం, పేదరికం, డ్రాప్ అవుట్ లు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు ఇల్లు కూడా లేదని, దేశంలో కేవలం 300 కుటుంబాలకు 25 లక్షల కోట్ల సంపద ఉందన్నారు. ఇలా సంపద పోగు చేసుకోవడమే దేశంలో పేదరికానికి కారణమవుతుందన్నారు. వారిపై రెండు శాతం పన్నులు పెంచితే అందరికీ ప్రభుత్వమే విద్యా వైద్యం ఉచితంగా అందించవచ్చన్నారు. నేటి ప్రభుత్వాలు పేదలకు వ్యతిరేకంగా కార్పొరేట్, ధనిక, భూస్వాములకు అనుకూలంగా వ్యవహరించి వారికి కోట్లాది రూపాయల రాయితీలు ఇస్తున్నాయన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం లేదని తరగతి గదులు లేవని ఉపాధ్యాయుల నియామకం, మౌలిక వసతుల కల్పనను మరిచిపోయాయన్నారు. పాఠశాలలు సందర్శించే వారిపై దాడులు చేసే నీచ సంస్కృతికి బిజెపి దిగజారిందని విమర్శించారు. ఉచిత విద్య అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రికి విన్నవించామని కానీ ఎలాంటి స్పందన లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, దేశ సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ సిపిఎం నిర్వహించబోయే రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో ప్రజలు బాధ్యతగా భారీ సంఖ్యలో పాల్గొనాలని జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపి) ద్వారా దేశానికి నష్టమే ఎక్కువ జరుగుతుందన్నారు. ఇండియన్ నాలెడ్జ్ సిస్టం పేరుతో దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ స్టాటిస్టికల్ సర్వే నివేదిక ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ చదువుకున్న కొద్దీ నిరుద్యోగం పెరుగుతుందన్నారు. తద్వారా మహిళల్లో చాలామంది చదువుకోవడం మానేస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. దేశంలో 8.75 శాతం యువత చదువు, శిక్షణ, ఉపాధి రంగాల్లో లేకుండా ఖాళీగా ఉన్నారని నీతి ఆయోగ్ నివేదిక కేంద్రం తీరుకు అద్దం పడుతుందన్నారు. 2035 నాటికి ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (జిఈఆర్) 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఇందుకు ఒకేషనల్, ఆన్ లైన్, డిస్టెన్స్ విద్యా పద్ధతులను ఎంచుకుందన్నారు. దీంతో తరగతి గదిలో మాదిరి నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదన్నారు. ఇది కేవలం విద్యాసంస్థల సంపాదనకు ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఒకేషనల్ విద్యలో చేతివృత్తులను చేర్చడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలను తిరిగి అదే వృత్తులకు పరిమితం చేయడం లక్ష్యంగా కనిపిస్తుందన్నారు. జాతీయ భాష హిందీ తో పాటు మాతృభాషలు మాత్రమే నేర్చుకోవాలని చెప్పిన ఎన్ఈపీ తో అందరికీ ఇంగ్లీషు విద్యను దూరం చేసేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. కళాశాలలకు స్వయం ప్రతిపత్తిని ఇవ్వడం ద్వారా వాటిని యూనివర్సిటీ పరిధిలో నుండి తప్పించేందుకు చూస్తున్నారన్నారు. తద్వారా కళాశాలలో మార్కెట్ డిమాండ్ కు అనుకూలమైన కోర్సులను ప్రవేశపెట్టి వారి వ్యాపారాన్ని మరింత పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాయన్నారు. తద్వార దేశ భవితవ్యం అయోమయ స్థితిలోకి నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి విద్యా వ్యవస్థను తద్వారా భారత భవిష్యత్తును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అంతకుముందు విద్య ప్రాధాన్యతను తెలుపుతూ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, రవి, శ్రీనివాస్, అశోక్, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గంలో చరిత్రలో లేని అభివృద్ధి జరుగుతోంది

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 30(సింగిడి):** పరిగి నియోజకవర్గంలో ఇదివరకు ఎన్నడు లేని విధంగా అభివృద్ధికి నోచుకున్నదని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పరిగి వికారాబాద్ ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న నస్కల్ బ్రిడ్జి అభివృద్ధి పనులను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కాకముందే నస్కల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నస్కల్ బ్రిడ్జికి పక్కనే మరో బ్రిడ్జి నిర్మాణం కూడా చేపడుతున్నామని తెలిపారు. పరిగి వికారాబాద్ రహదారిని నాలుగు లైన్ల (ఫోర్ ట్రాక్) రహదారిగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు. రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ జరగని రీతిలో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని చెప్పారు. పరిగి షాద్‌నగర్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నయన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాఘవపూర్ నంచర్ల వరకు డబుల్ లైన్ రహదారి నిర్మాణం చేపట్టామని, ప్రస్తుతం దానిని నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిగికి వచ్చిన సందర్భంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రేడియల్ రోడ్డుకు సంబంధించిన భూసేకరణ పనులు పూర్తయ్యాయని ఆయన అన్నారు. త్వరలోనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. గడిసింగాపూర్ రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. లాల్‌పహాడ్ చిట్టంపల్లి వరకు కూడా డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని అన్నారు. అప్పా జంక్షన్ మన్నెగూడ నాలుగు లైన్ల రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ రహదారి నిర్మాణానికి గతంలో అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ, అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించి, రహదారి పనులను దగ్గరుండి ప్రారంభించిన్నట్లు చెప్పారు. వికారాబాద్ పరిగి నస్కల్ రైల్వే స్టేషన్ మీదుగా కొడంగల్ వరకు రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. పరిగి పట్టణంలోని తుంకలగడ్డలో సుమారు రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్‌ను అధునాతన వసతులతో నిర్మిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్‌లో తరగతులు ప్రారంభం కానున్నాయిని తెలిపారు. రహదారులు, రైల్వే, విద్య, మౌలిక వసతులు తదితర అన్ని రంగాల్లో పరిగి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో పరిగి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సాయిబాబా నగర్ డివిజన్ అభివృద్ధికి మరో ముందడుగు

సిసి రోడ్ పనులు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సాయిబాబా నగర్ డివిజన్ మోడీ బిల్డర్స్ ఎఫ్ జి బ్లాక్‌లో స్థానికులు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసుకుంటున్న సిసి రోడ్ల నిర్మాణ కార్యక్రమంలో కులను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు పాల్గొని స్థానిక ప్రజలను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ కోలన్ హనుమంత్ రెడ్డి, మన్నె రాజు తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకు సహకారం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు హరి కిరణ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,డివిజన్ మైనార్టీ అధ్యక్షులు యాసిన్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గురువా రెడ్డి, కరణ్,రామచంద్ర, నాగశిరోమణి,శైలజ, శోభ,రాజు చారి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ జి బ్లాక్‌కు చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కోలన్ హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో టీ. శివ రామ కృష్ణ,బి. రాజేష్, ఎం. భూలక్ష్మి,ఎం. వీర్రయ్య,టీ. శివ కుమార్, డి. నరసింహ చారి,కె. లోకేష్,కె. మంజీల,బి. లక్ష్మి,బి. సీత, టీ. సంధ్య రాణి, బి. వినయ్ కుమార్,సూర్య నారాయణ రాజు, ఆనంద్ వర్మ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష నిర్వహణలో సమస్యలు లేకుండా

## పకడ్బందీగా నిర్వహించండి

అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 30 (సింగిడి):** నీట్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ మేడిపల్లి మండలాలలోని నీట్ పరీక్ష కేంద్రాలైన సిఐఓఎస్ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ నాగోల్, సూర్య టెక్నాలజీ ఫిర్జాదిగూడ మేడిపల్లి కాలేజీ లో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. కాలేజీలో వివిధ విభాగాలలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షను పరిశీలించారు. నీట్ పరీక్ష నిర్వహిస్తున్న సెంటర్లను తనిఖీ చేశారు. పరీక్ష నిర్వాహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి తహసిల్దార్ సూపరింటెండెంట్లు సంబంధిత అధికారులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల షెడ్యూల్ విడుదల

**సిద్ధిపేట బ్యూరో, ఆగస్టు 30 (సింగిడి):** సిద్దిపేట అర్బన్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ – 2026 క్రీడా పోటీల షెడ్యూల్ ను ఆదివారం రోజున మండల విద్యాశాఖాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2026 మండల స్థాయి క్రీడా పోటీలను సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 3 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1 న బాలికల వాలీబాల్, బాలుర ఖో–ఖో, సెప్టెంబర్ 2 న బాలుర వాలీబాల్ , బాలికల ఖో–ఖో, సెప్టెంబర్ 3 న బాలురు మరియు బాలికల కబడ్డీ ఆటలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి ఆటలు ప్రారంభించబడుతాయని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడలు నిర్వహించబడుతాయనీ చెప్పారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కెజివిబి మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని ప్రకటించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారనీ అన్నారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తమ విద్యార్థులతో షెడ్యూల్ ప్రకారం సమయానికి మైదానంలో హాజరు కావాలని కోరారు.

## శివ శివాని డిగ్రీ కళాశాలలో ఘనంగా సమవర్తన వేడుకలు

- కొంపల్లిలో రెండవ స్నాతకోత్సవంలో సుమారు 700 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాల ప్రదానం







**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి శివ శివాని డిగ్రీ కళాశాల (అటానమస్), రెండవ సమవర్తన--2026 కార్యక్రమాన్ని ఆదివారం హైందవ గౌరిక్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో వివిధ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన సుమారు 700 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరై పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగిస్తూ, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత వేగంగా మారుతున్న ప్రపంచంలో విద్యార్థులు తమ విద్యను కేవలం డిగ్రీకి పరిమితం చేయకుండా, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవడం ఎంతో అవసరమని సూచించారు. శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అధ్యక్షురాలు ఎస్. ఆరతి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైస్ ప్రెసిడెంట్, డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి స్వాగత ప్రసంగం చేశారు. అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి కార్యక్రమంలో పాల్గొని పట్టభద్రులను అభినందించారు. ఈ సందర్భంగా శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అధ్యక్షురాలు ఎస్. ఆరతి మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన విజయం వారి కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రులు అధ్యాపకుల నిరంతర సహకారానికి ప్రతిఫలమని అన్నారు. డిగ్రీ పట్టా పొందడం విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి మాత్రమేనని, వారి జీవితంలో కొత్త అవకాశాలకు ఇది ఆరంభమని పేర్కొన్నారు. వైస్ ప్రెసిడెంట్, డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి మాట్లాడుతూ విద్యార్థులు తమ వృత్తి జీవితంలో జ్ఞానం, నైపుణ్యాలతో పాటు నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అన్నారు. జీవితంలో ఎదురయ్యే విజయాలు, వైఫల్యాలను సమానంగా స్వీకరించి, ప్రతి అనుభవం నుంచి నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. యువత దేశ భవిష్యత్తుకు ప్రధాన శక్తి అని పేర్కొన్న అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపిక సంపతి విద్యార్థులు తమ ప్రతిభను సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. వారు ఎంచుకున్న రంగంలో నైపుణ్యంతో పాటు మానవీయ విలువలను పాటిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. శివ శివాని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. మమత కళాశాల అకడమిక్ రిపోర్టును సమర్పించారు. కళాశాల విద్యా ప్రమాణాలు, నూతన కోర్సులు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్లు, పరిశ్రమలతో అనుసంధానం, సహపాఠ్య అదనపు కార్యక్రమాల్లో కళాశాల సాధించిన పురోగతిని ఆమె వివరించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేసి వారి విద్యా ప్రతిభను అభినందించారు. ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 20వేలు, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 10వేలు, తృతీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 5వేల చొప్పున నగదు బహుమతులను అందజేశారు. డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిన సమవర్తన--2026 కార్యక్రమం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పట్టాలు అందుకున్న విద్యార్థులను అభినందిస్తూ, వారు తమ తల్లిదండ్రులు, అధ్యాపకుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వివిధ సంస్థల అధిపతులు, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసం పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

19వ వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, ఆగస్టు 30(సింగిడి):** విశ్వశాంతి కోసం వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవస్థానం వరకు ప్రతి సంవత్సరం పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం వరకు చేపట్టిన 19వ మహా పాదయాత్రను ఆదివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై..జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ 12వ శతాబ్దంలో అభ్యుదయ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. 19 సంవత్సరాలుగా పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని వీరశైవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నాగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు ఉపేందర్, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, వీరశైవ సమాజం ప్రతినిధులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి



**సిద్దిపేట ప్రతినిధి, ఆగస్టు 30(సింగిడి):** సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి సహిత విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధ లతో ఘనంగా నిర్వహిస్తున్నారు . ఈ కార్యక్రమానికి ప్రముఖ యువ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ. 25,000/– విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరు మమతా రాజు, ఉపసర్పంచ్ అల్లం సాయి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వీరశైవలింగయత్ కమిటీ 19వ మహా పాదయాత్రలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్





**పటాన్చెరు, ఆగస్టు 30(సింగిడి):** శ్రావణ మాసం పురస్కరించుకొని, పటాన్‌చెరు పట్టణంలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు వీరశైవలింగయత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో భాగంగా ఇంద్రేశం వద్ద పాదయాత్ర బృందాన్ని ఆత్మీయంగా కలిసి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాదయాత్రలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత మరియు సమాజ సేవకు మార్గదర్శకంగా నిలిచే ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని సుధా గారు పేర్కొన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
31-8-2026


# ఎడిటోరియల్

Editorial

# తుపాకుల నుంచి నీటి వరకు.. భారత్–పాక్ పోరాటానికి కొత్త రూపం!

## కశ్మీర్ వివాదం దాటిన వైరం.. సింధు జలాలపై పెరుగుతున్న ఉద్రిక్తత

భారత్–పాకిస్థాన్... రెండు దేశాలు. ఒకే చరిత్ర నుంచి విడిపోయిన రెండు జాతులు. కానీ 1947 విభజన తర్వాత ఏర్పడిన అనుమానాలు, కశ్మీర్ వివాదం, సరిహద్దు ఘర్షణలు, ఉగ్రవాదం ఇరు దేశాల మధ్య శాశ్వత ఉద్రిక్తతకు కారణమయ్యాయి. ఏడు దశాబ్దాలకు పైగా సాగుతున్న ఈ విభేదాలు ఇప్పుడు మరో కొత్త దశలోకి ప్రవేశించాయి. గతంలో తుపాకులు, సరిహద్దులు, కశ్మీర్ ప్రధాన అంశాలైతే.. ఇప్పుడు నీరు కూడా వ్యూహాత్మక ఆయుధంగా మారే ప్రమాదం కనిపిస్తోంది. 2025లో పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్–పాక్ సంబంధాలు మరింత దిగజారాయి. ఆ తర్వాత మే 2025లో ఇరు దేశాల మధ్య జరిగిన స్వల్పకాలిక సైనిక ఘర్షణ పరిస్థితిని తీవ్ర స్థాయికి తీసుకెళ్లింది. కాల్పుల విరమణతో ప్రత్యక్ష పోరు ఆగిపోయినా.. అనుమానాలు, రాజకీయ వైరం, భద్రతా ఆందోళనలు మాత్రం కొనసాగుతున్నాయి.



2026లోనూ ఇరు దేశాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి చేరలేదని అంతర్జాతీయ విశ్లేషణలు చెబుతున్నాయి.

కశ్మీర్.. సమస్యకు కేంద్రబిందువు

భారత్–పాక్ సంబంధాల్లో కశ్మీర్ ఇప్పటికీ అత్యంత సున్నితమైన అంశం. భారత్‌కు కశ్మీర్ అంతర్గత భద్రత, ఉగ్రవాద నిరోధం ప్రధాన ప్రాధాన్యతలు. పాకిస్థాన్ మాత్రం కశ్మీర్‌ను అంతర్జాతీయ అంశంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. ఈ భిన్న వైఖరుల మధ్య నమ్మకం ఏర్పడటం కష్టంగా మారింది. ఇక్కడ మరో ముఖ్యమైన మార్పు కనిపిస్తోంది. గతంలో ఉగ్రదాడి జరిగినప్పుడు దౌత్యపరమైన నిరసనలకు పరిమితమైన ప్రతిస్పందన స్థానంలో.. ఇప్పుడు భారత్ తన భద్రతా ప్రయోజనాలను కాపాడుకునేందుకు కఠినమైన చర్యలకు సిద్ధంగా ఉందనే సందేశాన్ని ఇస్తోంది.

సింధు జలాలు.. రేపటి అసలు సంక్షోభమా?

ఇరు దేశాల మధ్య ప్రస్తుతం అత్యంత ప్రమాదకరమైన అంశం సింధు జలాల వివాదం. 1960లో కుదిరిన సింధు జలాల ఒప్పందం మూడు యుద్ధాలను, అనేక సరిహద్దు ఉద్రిక్తతలను తట్టుకుని ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగింది. అయితే 2025 తర్వాత భారత్ ఈ ఒప్పందాన్ని 'అబేయన్స్'లో ఉంచింది. పాకిస్థాన్ మాత్రం ఒప్పందాన్ని పునరుద్ధరించాలని కోరుతోంది. ఇటీవల పాకిస్థాన్ నాయకులు భారత్ నీటిని రాజకీయంగా లేదా వ్యూహాత్మకంగా ఉపయోగించవచ్చని ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు భారత ప్రభుత్వం ఉగ్రవాదం కొనసాగుతున్నంతకాలం పాత తరహా సంబంధాలు సాధ్యం కావని స్పష్టం చేస్తోంది. ఇది కేవలం రెండు ప్రభుత్వాల మధ్య వివాదం కాదు. సింధు నదీ వ్యవస్థ పాకిస్థాన్ వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి అత్యంత కీలకం. అదే సమయంలో భారత్‌లోనూ నీటి అవసరాలు పెరుగుతున్నాయి. వాతావరణ మార్పులు, హిమనదులు కరుగుదల, జనాభా పెరుగుదలతో భవిష్యత్తులో నీటి ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉంది. అందువల్ల నీటి వివాదం సైనిక వివాదంగా మారకుండా చూడటం ఇరు దేశాల బాధ్యత. చైనా అంశాన్ని విస్మరించలేం..

భారత్–పాక్ సంబంధాలను కేవలం ద్వైపాక్షిక కోణంలో చూడటం ఇప్పుడు సరిపోదు.

పాకిస్థాన్‌కు చైనా ప్రధాన వ్యూహాత్మక భాగస్వామి.

మరోవైపు భారత్ కూడా అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా తదితర దేశాలతో తన వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేస్తోంది. అయితే భారత్‌కు ఒక ముఖ్యమైన వ్యూహాత్మక ప్రయోజనం ఉంది. చైనాతో కూడా భారత్ 2026లో సరిహద్దు చర్చలను కొనసాగిస్తోంది. అంటే న్యూఢిల్లీ ఒకేసారి పాకిస్థాన్, చైనా అనే రెండు దిశల్లో తన వ్యూహాత్మక ప్రయోజనాలను సమతుల్యం చేయాల్సి ఉంటుంది.

పాకిస్థాన్‌కు ఆర్థిక ఒత్తిడి.. భారత్‌కు భద్రతా సవాలు

భారత్ ఆర్థికంగా పాకిస్థాన్ కంటే చాలా పెద్ద స్థాయిలో ఉంది. అయినప్పటికీ నిరంతర ఉద్రిక్తత భారత్‌కు కూడా ఖర్చుతో కూడుకున్నదే. సరిహద్దు భద్రతకు భారీగా నిధులు అవసరం. పెట్టుబడుల వాతావరణంపై కూడా ఉద్రిక్తత ప్రభావం చూపే అవకాశం ఉంది. పాకిస్థాన్‌కు పరిస్థితి మరింత సున్నితమైనది. ఆర్థిక ఒత్తిళ్లు, నీటి భద్రత, అంతర్గత రాజకీయ అస్థిరత, భద్రతా సమస్యలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. అందుకే భారత్‌తో నిరంతర ఉద్రిక్తత పాకిస్థాన్‌కూ దీర్ఘకాలంలో భారమే.

మరి పరిష్కారం ఏమిటి?

ఇరు దేశాల మధ్య వెంటనే పెద్ద స్థాయి శాంతి చర్చలు జరిగే పరిస్థితి కనిపించకపోయినా.. సంప్రదింపుల మార్గాలను పూర్తిగా మూసివేయడం మాత్రం ప్రమాదకరం. ఇటీవల ట్రాక్–2 స్థాయిలో సంప్రదింపులు జరిగినట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. అంటే తెరవెనుక అయినా సంభాషణకు కొంత స్థలం ఇంకా ఉంది. భారత్ ఉగ్రవాదంపై తన కఠిన వైఖరిని కొనసాగిస్తూనే.. నీటి నిర్వహణ, మానవతా అంశాలు, ఖైదీల మార్పిడి, వాణిజ్యం వంటి పరిమిత రంగాల్లో సంభాషణకు అవకాశం ఇవ్వడం దీర్ఘకాల ప్రయోజనకరం. పాకిస్థాన్ కూడా ఉగ్రవాదంపై స్పష్టమైన చర్యలు తీసుకోకుండా సాధారణ సంబంధాలను ఆశించడం వాస్తవికం కాదు.

యుద్ధంలో విజయం కంటే.. శాంతిలో విజయం ముఖ్యం

భారత్–పాకిస్థాన్ రెండూ అణ్వస్త్ర దేశాలు. అందువల్ల మరో యుద్ధం ఎవరికీ నిజమైన విజయం ఇవ్వదు. సైనికంగా ఒక దేశం పైచేయి సాధించినా.. మానవ నష్టం, ఆర్థిక నష్టం, ప్రాంతీయ అస్థిరత మాత్రం అందరికీ తప్పదు. అందుకే ఇప్పుడు ప్రశ్న "ఎవరు ఎవరిని ఓడిస్తారు?" అనేది కాదు. "ఎవరు ఎంత తెలివిగా ఉద్రిక్తతను నియంత్రించి, తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటారు?" అనేదే అసలు ప్రశ్న. తుపాకులు మౌనంగా ఉండటం శాంతికి మొదటి మెట్టు మాత్రమే. అనుమానాలు, ఉగ్రవాదం, నీటి వివాదం, రాజకీయ వైరం తగ్గినప్పుడే శాశ్వత శాంతికి మార్గం ఏర్పడుతుంది. భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. పాకిస్థాన్ కూడా స్థిరత్వం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే పొరుగు దేశాన్ని బలహీనపరచడం కంటే.. పొరుగుతో స్థిరమైన శాంతిని సాధించడం ద్వారానే దక్షిణాసియా నిజమైన అభివృద్ధిని అందుకోగలదు. ఇక భారత్–పాక్ భవిష్యత్తును తుపాకులు కాదు.. దౌత్యం, నీటి భద్రత, ఆర్థిక ప్రయోజనాలు, పరస్పర బాధ్యతలు నిర్ణయించాలి.

ఉక్కుల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170.

# మిల్క్ ఎకానమీ.. దేశపురోగతికి బిగ్‌పిక్చర్!

మన గ్లాసులోకి చేరే పాలు కేవలం ఆహార పదార్థం కాదు.. దాని వెనుక రైతు కుటుంబం శ్రమ, పశువు ఆరోగ్యం, మేత–నీటి లభ్యత, పశువైద్య సేవలు, సేకరణ కేంద్రాలు, శీతలీకరణ, రవాణా, పరిశ్రమలు, మార్కెట్లు కలిసి పనిచేసే భారీ ఆర్థిక వ్యవస్థ ఉంది. కోట్లాది కుటుంబాల ఆహార అవసరాలతో పాటు రైతులు, పశుపోషకుల జీవనాధారంతోనూ పాల రంగం ముడిపడి ఉంది. కేంద్ర ప్రభుత్వ బేసిక్ యానిమల్ హస్బెండ్రీ స్టాటిస్టిక్స్–2025 ప్రకారం 2024–25లో దేశ పాల ఉత్పత్తి 247.87 మిలియన్ టన్నులకు చేరింది. ప్రపంచంలో అత్యధిక పాల ఉత్పత్తి చేసే దేశంగా భారత్ కొనసాగుతోంది. రాష్ట్రాల వాటాలను పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్ 15.66 శాతం, రాజస్థాన్ 14.82 శాతం, మధ్యప్రదేశ్ 9.12 శాతం, గుజరాత్ 7.78 శాతం, మహారాష్ట్ర 6.71 శాతం, పంజాబ్ 6 శాతం, ఆంధ్రప్రదేశ్ 5.63 శాతం, కర్ణాటక 5.61 శాతం, బీహార్ 5.41 శాతం, హర్యానా 5.08 శాతం, తమిళనాడు 4.62 శాతం, తెలంగాణ 2.39 శాతం వాటాలతో దేశ ఉత్పత్తిలో భాగస్వామ్యం అందిస్తున్నాయి. మిగిలిన రాష్ట్రాలూ తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. అంటే పాల రంగం ఒక ప్రాంతానికే పరిమితమైన వ్యవస్థ కాదు.. దేశవ్యాప్తంగా విస్తరించిన గ్రామీణ ఆర్థిక ఆధారం. అందుకే ప్రశ్న కేవలం "ఎంత ఉత్పత్తి?" అనే దానితో ముగియకూడదు. రైతుకు న్యాయమైన ఆదాయం అందుతోందా? పశువుకు తగిన సంరక్షణ లభిస్తోందా? వినియోగదారుడికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం చేరుతోందా? అన్న ప్రశ్నలకు సమాధానాలు దొరికినప్పుడే పాల ఆర్థిక వ్యవస్థ అసలు బలం స్పష్టమవుతుంది.



ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ 9640466464

దిగుబడి పెరగాలి.. పశువు ఆరోగ్యంతోనే!

ఉత్పాదకత పెరగాలి.. కానీ దానికి పశు ఆరోగ్యం, పోషణ, సంక్షేమమే పునాది కావాలి. తగిన మేత, స్వచ్ఛమైన నీరు, పశు వైద్య సేవలు, పరిశుభ్రమైన వాతావరణం, విశ్రాంతి, సమర్థమైన ప్రజనన నిర్వహణ, ప్రసవానంతర సంరక్షణ లేకుండా అధిక దిగుబడినే లక్ష్యంగా పెట్టుకోవడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరం కాదు. రాష్ట్రాల మధ్య ఉత్పాదకతలో తేడాలు కనిపించినప్పటికీ, వాటిని కేవలం పశు జాతుల ఆధారంగా అర్థం చేసుకోవడం సరైంది కాదు. మేత నాణ్యత, పోషణ, ఆరోగ్యం, పశువైద్య సేవలు, నిర్వహణ పద్ధతులు, వాతావరణ పరిస్థితులు, రైతులకు అందుబాటులో ఉన్న సాంకేతిక సహాయం వంటి అనేక అంశాలు ఒక్కో పశువు పనితీరును ప్రభావితం చేస్తాయి. ప్రపంచ అనుభవం కూడా ఇదే దిశను సూచిస్తోంది. ఆర్థిక సహకారం, అభివృద్ధి సంస్థ–ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ 2026–35 అవలోకనం ప్రకారం, రాబోయే దశాబ్దంలో తక్కువ ఆదాయ దేశాల్లో పాల ఉత్పాదకత పెరుగుదలకు అవకాశాలు ఉన్నాయి. ఉత్పత్తి విస్తరణలో దిగుబడి మెరుగుదల కీలక పాత్ర పోషించనుంది. పోషణ, ఆరోగ్యం, జన్యు సామర్థ్యం, నిర్వహణ పద్ధతుల మెరుగుదల అందుకే ముఖ్యమైనవి. న్యూజిలాండ్ ప్రధానంగా గడ్డి ఆధారిత, ఎగుమతి ఆధారిత పశుపోషణతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించగా, అమెరికా–కెనడా అధిక ఉత్పాదకత ఆధారిత విధానాలను అభివృద్ధి చేశాయి. యూరోపియన్ దేశాల్లో ఉత్పత్తితో పాటు పర్యావరణం, పశు సంక్షేమం, వ్యాధి నియంత్రణకు కూడా ప్రాధాన్యం ఉంది. కాబట్టి ఎక్కువ ఉత్పత్తి ఒక్కటే విజయం కాదు.. ఆరోగ్యకరమైన పశువు, స్థిరమైన రైతు ఆదాయం, సురక్షితమైన ఆహారం, వ్యాధి నిరోధకత, మేత–నీటి భద్రత కలిసిన వ్యవస్థే దీర్ఘకాలిక పురోగతికి బలం. ఉత్పత్తి పెంపుతో పాటు పశువైద్య మౌలిక వసతులు, వ్యాధి పర్యవేక్షణ, మేత భద్రత, నీటి నిర్వహణ, రైతు శిక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి.

ప్రచారం ఒక వైపు.. శాస్త్రీయ ఆధారం మరో వైపు!


ఆక్సిటోసిన్ వినియోగంపై విస్తృత చర్చ జరుగుతోంది.. కానీ ఆరోపణకు, నిర్ధారణకు మధ్య గీతను స్పష్టంగా గీయడం అత్యవసరం. పశువుల్లో ఆక్సిటోసిన్ దుర్వినియోగంపై గతంలో వచ్చిన నివేదికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టింది. అయితే ఒకప్పుడు నమోదైన ఆరోపణను ఆధారంగా చేసుకుని మొత్తం పాల రంగాన్ని ఒకే కోణంలో చూడటం శాస్త్రీయంగా, సంపాదకీయంగా సరైంది కాదు. "సమస్యే లేదు" అని కొట్టిపారేయడం ఎంత సరైంది కాదో.. "మొత్తం పాల రంగంలో ఇదే జరుగుతోంది" అని సాధారణీకరించడం కూడా అంతే ఆధారరహితం. ఏదైనా ఆరోపణను వాస్తవంగా పేర్కొనే ముందు తనిఖీ నివేదికలు, నమూనా పరీక్షలు, ఔషధ వినియోగ రికార్డులు, స్వాధీనం వివరాలు, కేసు నమోదు లేదా సంబంధిత అధికారిక నిర్ధారణ వంటి ఆధారాలను పరిశీలించాలి. ఆహార భద్రత విషయంలోనూ శాస్త్రీయ పరీక్షలు, నాణ్యత నియంత్రణ, అవశేషాల పర్యవేక్షణకు ప్రాధాన్యం తప్పనిసరి. భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ కాలానుగుణంగా ఆహార ప్రమాణాలను నవీకరిస్తూ, కలుషితాలు, సహజ విషపదార్థాలు, ఔషధ అవశేషాలు వంటి అంశాలపై నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేస్తోంది. అందువల్ల పరిష్కారం భయాన్ని వ్యాప్తి చేయడంలో కాదు.. నియంత్రిత ఔషధ సరఫరా, పశువైద్య పర్యవేక్షణ, రైతులకు శాస్త్రీయ అవగాహన, క్రమబద్ధమైన నమూనా పరీక్షలు, పారదర్శక తనిఖీలు, ఉల్లంఘన నిర్ధారణ అయితే చట్టబద్ధ చర్యల్లో ఉంది. ఆరోపణకు ఆధారం కావాలి.. ఆధారానికి నిర్ధారణ కావాలి.. నిర్ధారణకు తగిన చర్య ఉండాలి.

నెక్స్ట్ లెవెల్ సవాళ్లకు.. 'భారత్' సిద్ధమా?

లోకల్ మార్కెట్ నుంచి గ్లోబల్ వేదిక వరకు.. అవకాశాలు పెరుగుతున్న కొద్దీ పోటీ, నాణ్యత ప్రమాణాలు, పర్యావరణ బాధ్యత కూడా పెరుగుతున్నాయి. ఆర్థిక సహకారం, అభివృద్ధి సంస్థ–ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ 2026–35 అవలోకనం ప్రపంచ పాల ఉత్పత్తుల వినియోగం, వాణిజ్యంలో రాబోయే దశాబ్దంలో మార్పులు కొనసాగుతాయని సూచిస్తోంది. తక్కువ ఆదాయ ప్రాంతాల్లో ఉత్పాదకత పెరుగుదల, ప్రపంచవ్యాప్తంగా ఆహార డిమాండ్, పర్యావరణ ఒత్తిళ్లు, వ్యాధి నియంత్రణ వంటి అంశాలు పాల రంగ భవిష్యత్తును ప్రభావితం చేయనున్నాయి. భారత్‌కు ఉన్న భారీ ఉత్పత్తి సామర్థ్యం ఒక బలం; అయితే పరిమాణాన్ని నాణ్యతగా, నాణ్యతను విశ్వసనీయతగా, విశ్వసనీయతను రైతు ఆదాయంగా మార్చగల వ్యవస్థ మరింత బలపడాలి. నీటి లభ్యత, మేత భద్రత, పశువ్యాధులు, పెద నిర్వహణ, హరితగృహ వాయువులు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు భవిష్యత్తు సవాళ్లుగా నిలుస్తున్నాయి. అందువల్ల పశువైద్య మౌలిక వసతులు, వ్యాధి పర్యవేక్షణ, శీతలీకరణ–సేకరణ సదుపాయాలు, నాణ్యత పరీక్షా ప్రయోగశాలలు, రైతు శిక్షణ, పారదర్శక వాణిజ్య వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలి. ప్రపంచ పోటీలో నిలబడాలంటే ఎక్కువ ఉత్పత్తి ఒక్కటే సరిపోదు.. రైతు ఆదాయం బలపడాలి, పశు సంక్షేమం మెరుగుపడాలి, వినియోగదారుడికి సురక్షితమైన ఆహారం చేరాలి, నాణ్యతపై విశ్వాసం పెరగాలి. రైతు శ్రమకు తగిన విలువ, పశువుకు మానవీయ సంరక్షణ, వినియోగదారుడికి భద్రమైన ఆహారం, ప్రపంచ ప్రమాణాలకు సరిపోయే నాణ్యత.. నాలుగు లక్ష్యాలు ఒకే దిశలో నడిచినప్పుడే పాల రంగం గ్రామీణ జీవనాధారాన్ని దాటి దేశ ఆర్థిక పురోగతికి మరింత బలమైన ఆధారంగా మారుతుంది.

# బాలల వికాస తరంగిణి తురగా జానకీరాణి

## ఆగస్టు 31... తురగా జానకీరాణి జయంతి



**పిల్లలారా రారండోయ్...బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు...పెద్దలు సైతం ఉత్సాహంతో ఎదిరి చూసిన పాత జ్ఞాపకాలు అయిదు పదుల వయసు దాటిన వారికి చెరిగిపోని జ్ఞాపకాలే. రేడియో అక్కయ్యగా తురగా జానకీరాణి, ఆకాశవాణి ద్వారా నిర్వహించిన పిల్లల కార్యక్రమాలు మరిచి పోలేవి. ఎందరో చిన్నారులు బాలా నందంలో పాల్గొనే అవకాశం పొంది, తమ కంఠం వినిపించ డం వెనుక ఆమె పాత్ర మరిచి పోలేనిది. పాటలు, నాటికలు, రూపకాలు వంటి ఎన్నో కార్యక్రమాలను రూపొందించి వాటిలో చిన్నారులతో ప్రదర్శింప చేసిన ఆమె కృషి మరిచి పోనిది. ఎందరో ప్రముఖులు తమకు చిన్నతనంలో ఆకాశవాణిలో రేడియో అక్కయ్యతో వున్న అనుభవం మర్చిపోకుండా ఉంటారు.**

తురగా జానకీరాణి (ఆగస్టు 31, 1936–అక్టోబరు 15, 2014) ఆలిండియా రేడియోలో నేటికీ రేడియో అక్కయ్యగా సుపరిచితురాలు అయిన ఆమె రచయిత్రి, సంఘ సంస్కర్త..

ఆకాశవాణి ఉద్యోగంలో చేరక ముందు రేడియో ఆర్టిస్టుగా, రాత్రి 7 నుండి 7.50 వరకు కథానికా పఠనం చేసే వారు. ఆకాశవాణిలో ఆమె అనేక కొత్త ప్రయోగాలు చేశారు. చొప్పదంటు ప్రశ్నలు, బాలవాణి వంటి కార్యక్రమా లు, కంగారు మామయ్య, కొంటె కృష్ణయ్య, వెర్రి వెంగళప్ప వంటి పాత్రలు ప్రవేశపెట్టి చిన్నారి శ్రోతలకు చేరువ అయ్యారు. వందకి పైగా కథలు రచించారు. అవి మూడు సంపుటాలుగా వెలువ డ్డాయి. మూడు నవలలు, ఐదు బాలసాహిత్యం మీద పుస్తకాలు వచ్చాయి అనువాద రచనలు కూడా మూడు వచ్చాయి. పలు పత్రికల్లో వీరు రచించిన కథలు ప్రచురించ బడ్డాయి. నన్నారం, మంచిమనసు, ఉపాయం, వాదన, ఆదపిల్ల వంటి కథలతో కూడిన 'మిఠాయి పొట్లం 'కథల సంపుటి కేంద్ర ప్రభుత్వ సంస్థ 'పబ్లికేషన్స్ డివిజన్' ప్రచురించి ంది. మరో కథల సంపుటి 'బంగారు పిలక 'ని నేషనల్ బుక్ ట్రస్టు వారు ప్రచురించా రు. రెడ్ క్రాస్ కథను అనువదించారు.

ఆకాశ వాణి ద్వారా..."ఇదీ నా సమస్య" అనే స్త్రీల కార్యక్రమం ప్రసారం చేసి స్త్రీలు తమ సమస్యలు ఉత్తరాల ద్వారా తెలియ పరిస్తే వాటి పరిష్కారాలు నిపుణులైన డాక్టర్లు, లాయర్లు మొదలైన వారిచే చెప్పే కార్యక్రమాలు, వృద్ధుల కోసం తమ జీవితానుభవాలు తెలిపే "ప్రవంతి" అనే కార్యక్రమం వెనుక జానకీ రాణి కృషి అభినందనీయం.

దృశ్యశ్రవణ విధానంతో విజ్ఞానం అందించవచ్చని అమ్మ–పాప, చిలుక పలుకులు, ఉదయబాల, అమ్మా నేను బడికి పోతా, బంగారు పాప వంటి పలు సినిమాలను రూపొందించారు. జానకీరాణి సేవలకు గుర్తింపుగా 'సనాతన ధర్మ', బాలసాహిత్య పరిషత్ వంటి పలు సంస్థలు సత్కరించాయి. ఆమె 1991,1992లో వరుసగా రెండు సార్లు నేషనల్ బెస్ట్ బ్రాడ్ కాస్టరుగా అవార్డు పొందారు.

ఉద్యోగ నిర్వహణలో భాగంగా ఎందరో పేరెన్నిక గల వారితో పని చేశారు. అక్కినేని నాగేశ్వర రావు, ఎస్.వి. బాలసుబ్రహ్మణ్యం, జె.వి. సోమయా జులు, మంజు భార్గవి, దేవుల పల్లి కృష్ణశాస్త్రి, స్థానం నరసింహారావు, వేలూరి శివానంద, గోపీచంద్.... ఇలా ఎందరితోనో కలిసి కార్యక్ర మాలు రూపొందించారు.

యూనిసెఫ్ లో, ఎస్.సి.ఆర్.టి., ప్రభుత్వ శాఖల కోసం పని చేసేటప్పుడు బాల జాగృతి (టా జా)అనే కార్యక్రమం చేపట్టి 670 (రిటిపవ్ ఠప్లస్‌ం) వీధి ప్రదర్శనలు చేశారు. బాలల హక్కులు, సమస్యలు, బాల కార్మిక నిర్మూలన, ఇల్లాంటి ఎన్నో విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించేవారు. సామాజిక స్పృహ వున్న విషయాలు, సృజనాత్మక సందేశాల పిల్లలు, యువతీ యువకుల శిక్షణ పొంది ప్రదర్శించేవారు. జానకీరాణి... 2011లో బాల సాహిత్య పరిషత్ ద్వారా "బాలసాహిత్య రత్న" అవార్డు, గృహలక్ష్మి స్వర్ణకంకణం, రెండు సార్లు తెలుగు విశ్వ విద్యాలయ పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం, పింగళి వెంకయ్య స్మారక సత్కారం, అరవిందమ్మ మాతృమూర్తి అవార్డు, సుశీల నారాయణరెడ్డి సాహితీ పురస్కారం, ఆంధ్ర సారస్వత పరిషత్తులో పరిణత వాణి గౌరవం, 'ఈనాడు' అవార్డు, బాలబంధు, దక్షిణ మధ్య రైల్వే గౌరవ సత్కారం... ఎలా ఎన్నో పురస్కారాలు అందు కున్నారు. కొంతకాలంగా మధుమేహ వ్యాధితో బాధ పడుతూ, అక్టోబరు 15, 2014న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

### జిల్లాలో ప్రశాంతంగా
# నీట్ పీజీ పరీక్ష



- 7 కేంద్రాల్లో 1,505 మందికి పరీక్ష..
- 1,471 మంది హాజరు, 34 మంది గైర్హాజరు

**కరీంనగర్, ఆగస్టు 30(సింగిడి):** జిల్లాలో నిర్వహించిన నీట్ పీజీ--2026 పరీక్ష ఆదివారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. మొత్తం ఏడు పరీక్షా కేంద్రాల్లో 1,505 మంది అభ్యర్థులకు గాను 1,471 మంది పరీక్షకు హాజరుకాగా, 34 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా నిర్వహణను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సంయుక్తంగా పర్యవేక్షించారు. తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని వారు సందర్శించి ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. అభ్యర్థుల ప్రవేశం, భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ ధ్రువీకరణ, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్ష సజావుగా జరిగేందుకు పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్ష విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణలో విద్యాశాఖ అధికారులు, కేంద్రాల ప్రధాన పర్యవేక్షకులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

### ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను
# వేగవంతం చేయాలి

### కేకే కమిటీతో భేటీ అనంతరం తీపికబురు
### సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన టఫ్ నేతలు



**జమ్మికుంట ఆగస్టు 30 (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీ జనరల్, జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి కోరారు. ఆదివారం ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడం హర్షణీయమన్నారు. ఇటీవల కేకే కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కమిటీ నిర్ణయాలను వివరించిందని సంజీవరెడ్డి తెలిపారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, తెలంగాణ కోసం పోరాడిన వారికి 250 గజాల స్థలం, పెన్షన్, హెల్త్ కార్డులు, ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించే అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఉద్యమకారుల నుంచి దరఖాస్తులను సులభంగా స్వీకరించేందుకు ప్రత్యేకంగా వెబ్‌సైట్, పోర్టల్ ఏర్పాటు చేసి డిజిటల్ విధానంలో దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించినట్లు ఆయన తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం ముందుకు రావడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**ఎఫ్ఐఆర్ ఉన్నవారితోనే గుర్తింపు పరిమితం చేయొద్దు**

తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీస్ కేసులు, ఎఫ్ఐఆర్‌లు నమోదైన వారినే ఉద్యమకారులుగా గుర్తించడం సరికాదని సంజీవరెడ్డి అన్నారు. ఎలాంటి కేసులు నమోదు కాకపోయినా గ్రామాలు, మండలాల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు, ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి నిజమైన ఉద్యమకారుడిని గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామస్థాయి నుంచి ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాధన కోసం తమ జీవితాలను, సమయాన్ని, శ్రమను అంకితం చేసిన ఉద్యమకారులకు గుర్తింపు, గౌరవం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరునాగుల బీరయ్య, మాజీ సర్పంచ్ రాజ్‌కుమార్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ లాల్, , వనం సదానందం, తాళ్లపెల్లి సారయ్య, రిటైర్డ్ ఎస్ఐ రాజ అంకుశావళి, డి. వెంకటేశ్, మొత్కూరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### కౌన్సిలర్ వేధింపులే కారణం.. కుటుంబసభ్యుల ఆరోపణ



**జమ్మికుంట, ఆగస్టు 30 (సింగిడి) :** హుజురాబాద్ పట్టణం లోని 19వ వార్డుకు చెందిన గోస్కుల సత్యనారాయణ అనే వ్యక్తి శనివారం రాత్రి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. 19వ వార్డు కౌన్సిలర్ రాజ్ కుమార్ వేధింపుల వల్లనే సత్యనారాయణ ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వారి కథనం ప్రకారం.... హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన గోస్కుల సత్యనారాయణ నూతనంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. అయితే, అదే వార్డు కౌన్సిలర్ గోస్కుల రాజకుమార్ గత నాలుగు నెలలుగా భవన నిర్మాణాన్ని అడ్డుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.. పనులు జరుగుతున్న సమయంలో మున్సిపల్ సిబ్బందిని పంపించి సామగ్రిని సీజ్ చేయించడం, పనులను నిలిపి వేయించడం వంటి చర్యలతో వేధింపులకు పాల్పడేవాడని, కౌన్సిలర్ వేధింపులపై మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని కి కమిషనర్ కిషన్కు ఇతర ప్రముఖులకు విన్నవించిన వేధింపులు ఆగకపోవడంతో మనస్తాపానికి గురైన సత్యనారాయణ శనివారం సాయంత్రం బతుకమ్మ సొడ్ల వద్దకు చేరుకుని పురుగుల మందు తాగారు. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి హుటాహుటిన హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బంధువులు జమ్మికుంట లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయమై కౌన్సిలర్ రాజ్ కుమార్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్ల విక్రయం

- మెడికల్ షాపు సీజ్ యజమాని కొమ్మ రాము అరెస్ట్
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘన గుర్తింపు



**కరీంనగర్, ఆగస్టు 30(సింగిడి):** వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించిన ఆరోగ్య ఫార్మసీ మెడికల్ షాపును డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సీజ్ చేశారు. షాపు యజమాని కొమ్మ రామును కరీంనగర్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ మెమో జారీ చేశారు. ఈ నెల 28న డ్రగ్స్, హాష్ ఆయిల్, గంజాయి స్వాధీనం కేసులో తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేసి విచారించారు. విచారణలో నిందితుడు నితిన్‌కు కరీంనగర్‌లోని బ్యాంక్‌లైన్ సమీపం డీమార్ట్ వద్ద ఉన్న ఆరోగ్య ఫార్మసీ యజమాని కొమ్మ రాముతో పరిచయం ఉన్నట్లు, ఎలాంటి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా 'టపాల్-50' తదితర మత్తు టాబ్లెట్లను అధిక ధరలకు కొనుగోలు చేసినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఆ టాబ్లెట్లను నీటిలో కరిగించి సిరంజీల ద్వారా వినియోగించినట్లు విచారణలో తేలిందన్నారు. దీంతో పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్ ఆగస్టు 29న ఆరోగ్య ఫార్మసీలో తనిఖీలు నిర్వహించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించడం, విక్రయ వివరాలను సంబంధిత రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి షాపును సీజ్ చేశారు. ఆగస్టు 30న కొమ్మ రామును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, అధిక లాభం కోసం నితిన్‌కు ప్రిస్క్రిప్షన్ లేకుండా, రిజిస్టర్లలో నమోదు చేయకుండా టాబ్లెట్లు విక్రయించినట్లు అంగీకరించినట్లు తెలిపారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అరెస్ట్ మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు. కేసులో ఇప్పటికే స్వాధీనం చేసుకున్న టాబ్లెట్లు, సిరంజీలను డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపించి నివేదిక కోరినట్లు పోలీసులు తెలిపారు. నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు.

# ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

### తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రూ.33 లక్షలతో తారు రోడ్డు
### రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ కోలగాని శ్రీనివాస్



**కరీంనగర్, ఆగస్టు30(సింగిడి):** తీగలగుట్టపల్లి రైల్వే గేట్ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో రోడ్డు సౌకర్యం సరిగా లేక ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం లభించనుంది. నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుంచి రూ. 33 లక్షలు కేటాయించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. స్థానికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు అందుబాటులో లేవని సంబంధిత అధికారులు తెలిపిన నేపథ్యంలో, ప్రజలు మరింతకాలం ఇబ్బందులు పడకుండా మున్సిపల్ నిధులతో పనులు చేపట్టినట్లు మేయర్ తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే రైల్వే ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులకు రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో సేతుబంధన్ పథకం కింద తీగలగుట్టపల్లి వద్ద రైల్వే వంతెన నిర్మాణానికి సుమారు రూ. 150 కోట్ల నిధులు మంజూరై, పనులు వేగంగా కొనసాగుతున్నాయని మేయర్ పేర్కొన్నారు. నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు.

పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు సాదినేని లావణ్య మునిందర్, భారీ అపర్ణ జితేందర్, మున్సిపల్, రైల్వే అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### 11వ డివిజన్ సమస్యలపై
## ఆకుల నర్మద గళం

### రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి



**కరీంనగర్,ఆగస్టు30(సింగిడి):** నగరపాలక సంస్థ సాధారణ సమావేశంలో 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద డివిజన్‌లోని ప్రజా సమస్యలను ప్రస్తావించారు. ప్రధానంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, డ్రైనేజీతో పాటు ఇతర మౌలిక వసతుల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆమె కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

### సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ చేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30(సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడిపిఎల్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులస్తులకే పరిమితమైన నాయకుడు కాదని, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న గౌడ్ కమిటీ చైర్మన్ నందనం దివాకర్, అధ్యక్షులు గంగా శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, ఆనంద్ గౌడ్, ప్రభ గౌడ్, జయ శ్రీ, టీ నర్సింగరావు గౌడ్, బుద్ర మణికంఠ గౌడ్, శ్యామనారాయణ గౌడ్, ప్రభు, సంతోష్, సురేష్ గౌడ్, భూషణం గౌడ్, సంజు గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అనిల్, శివ గౌడ కుల పెద్దలు, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు, కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

### తెలంగాణ వ్యాప్తంగా ఏకకాలంలో
# 42 రైల్వేస్టేషన్ల అభివృద్ధి

- వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 30(సింగిడి):** జిల్లా కేంద్రంలోని రైల్వే జెంక్షన్లో నిర్వహిస్తున్న ఆధునికరణ పనులను కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, చేవెళ్ళ ఎం పి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో తెలంగాణ వ్యాప్తంగా ఏకకాలంలో 42 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే వికారాబాద్ జెంక్షన్, తాండూర్, నాంపల్లి, సికింద్రాబాద్, మౌలాళి, చర్లపల్లి వంటి స్టేషన్లను కూడా ఆధునికరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా చర్లపల్లి టెర్మినల్ ను అత్యద్భుతంగా సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రూ. 27 కోట్ల వ్యయంతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ స్టేషన్ ద్వారా రోజుకు సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా, నిత్యం 60 రైళ్లు నడుస్తున్నాయని, ప్రయాణికుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్, వీఐపీ లాంజ్, మరియు పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి ఈ అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత ఉమ్మడి పాలనలో తెలంగాణ రైల్వే రంగం తీవ్ర అన్యాయానికి గురైందన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారి, రాష్ట్రంలో రూ. 80 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ పనులతో పాటు రైల్వే లైన్లలో వంద శాతం విద్యుద్దీకరణ (ఎలక్ట్రిఫికేషన్ ) పూర్తి చేయబడిందని, హైదరాబాద్ – సిద్ధిపేట – జగిత్యాల మార్గంలో నెట్ వర్క్ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే సిద్దిపేట వరకు సేవలు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. రైల్వే ప్రమాదాలను నివారించేందుకు మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెచ్చిన స్వదేశీ సాంకేతికత కవచ్ మరియు 'కవచ్ 2.0' తొలిసారిగా తెలంగాణలోనే అమలవుతున్నాయని మంత్రి అన్నారు. అదేవిధంగా, స్వదేశీ సాంకేతికతతో తయారైన వందే భారత్ రైళ్లలో భాగంగా హైదరాబాద్ నుంచి 5 రైళ్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన అన్నారు. కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి. త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఇది ప్రారంభం కానుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్ నుంచి బెంగళూరు మరియు పుణే నగరాలకు బుల్లెట్ రైళ్లు రానున్నాయని, విమాన ప్రయాణం కంటే వేగంగా సాగే ఈ బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టులు గేమ్ ఛేంజర్‌గా నిలిచి, తెలంగాణలో పారిశ్రామికీకరణను వేగవంతం చేయడంతో పాటు నగరంలో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గించనున్నట్లు ఆయన చెప్పారు. కాజీపేట, ఖమ్మం తర్వాత వికారాబాద్ ప్రజలే ఎక్కువగా రైలు ప్రయాణాలు చేస్తుంటారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంతో పాటు తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైల్వేతో పాటు వికారాబాద్ జిల్లాలో నేషనల్ హైవే (జాతీయ రహదారి) పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ రైల్వే శాఖతో విడలేని అనుబంధం ఉన్నదని అన్నారు. ఎన్నోనాళ్ళుగా రైళ్ళల్లో రాకపోకలు సాగించామని అన్నారు. ఈ నేపథ్యంలోనే రైలు ప్రయాణంపై మాట్లాడుగలుగుతున్నట్లు చెప్పారు. వికారాబాద్ జిల్లా కేంద్రం నివాసయోగ్యమైనా ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న పట్టణమని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడ ఉంటూ నిత్యం రైలు ప్రయాణం చేస్తూ జీవనం సాగించే కుటుంబాలు ఉన్నాయని అన్నారు. ఈ తరుణంలో లింగంపల్లి వరకు రాకపోకలు సాగిస్తున్న ఎం ఎం టి ఎస్ రైళ్ళను వికారాబాద్ జంక్షన్ వరకు నడపాలని కోరారు. దీంతో వికారాబాద్ ప్రజలకు మెరుగైన రైళ్ళ సౌకర్యం ఏర్పడుతోందని చెప్పారు. ఇదిలా ఉండగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కి, ఎం పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రమేష్ కుమార్ నూతన బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో నాయకులతో కలిసి మన్నెగూడ చౌరస్తా వద్ద ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సుధాకర్ రావు, సీనియర్ నాయకుడు మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్, నాయకులు శరత్ కుమార్ రెడ్డి, మాజీ కార్యదర్శి పాండుగౌడ్, జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు, నాయకులు నవీన్ కుమార్, కేశవులు, వివేకానంద రెడ్డి, మల్లేష్ పటేల్, కౌన్సిలర్ అనిల్ యాదవ్, బి జే వై ఎం జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ రెడ్డి, పూడూర్ మండల అధ్యక్షుడు రాఘవేందర్, మాజీ అధ్యక్షుడు జాజుల అనిల్, రవీందర్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాల పండుగ

- మల్లారెడ్డిపల్లిలో అమ్మవార్లకు బోనాలు సమర్పించిన మహిళలు

**చింతపల్లి, ఆగస్టు 30(సింగిడి):** మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి, తలపై ఎత్తుకొని ఆలయాలకు ఊరేగింపుగా తరలివచ్చారు. అనంతరం అమ్మవార్లకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థించారు. ఆలయాల పరిసర ప్రాంతాలు భక్తులతో సందడిగా మారాయి. పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహిళలు, చిన్నారులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామంలో బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేశారు.



# కొమురయ్య రక్తపు చరిత్ర.. ఇక వెండితెరపై!

## నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన తెలంగాణ తొలి అమరుడి వీరగాథకు సినీ రూపం

**రైతు హక్కుల కోసం ప్రాణత్యాగం..**

**వేలాది పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన కొమురయ్య జీవితం తెరపై ఆవిష్కరణ**

తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఓ వీరుడి పోరాట గాథ ఇప్పుడు వెండితెరను తాకనుంది. పీడిత ప్రజలపై సాగిన దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా రైతాంగ హక్కుల కోసం పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమాగా మలిచేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఆయన త్యాగం, తెగువ, ప్రజా పోరాట స్ఫూర్తిని నేటి తరానికి పరిచయం చేయడమే లక్ష్యంగా ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని రూపొందించనున్నారు.

*– గోదావరిఖని, ఆగస్టు 30 (సింగిడి)*



**ఒక రైతు.. ఒక త్యాగం.. ఒక మహా ఉద్యమం**

దొడ్డి కొమురయ్య జీవితం కేవలం ఒక వ్యక్తి కథ కాదు.. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో ఒక కీలక అధ్యాయం. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, అణచివేతను ఎదిరిస్తూ సాగిన ఆయన పోరాటం ప్రజల్లో చైతన్యానికి బీజాలు వేసింది. ఆయన అమరత్వం అనంతరం తెలంగాణ రైతాంగ పోరాటం మరింత ఉధృతమైందన్న చారిత్రక నేపథ్యాన్ని ఈ చిత్రంలో బలంగా ప్రతిబింబించనున్నారు.

**చరిత్రకు దృశ్యరూపం.. పోరాటానికి వెండితెర సాక్ష్యం**

ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో, సేనాధిపతి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. అప్పటి తెలంగాణ సామాజిక పరిస్థితులు, గ్రామీణ జీవనం, రైతుల కష్టాలు, భూస్వామ్య వ్యవస్థలోని దోపిడీ, ప్రజలపై జరిగిన అణచివేతతో పాటు తిరుగుబాటు చైతన్యం ఎలా రూపుదిద్దుకుందన్న అంశాలను కథలో ప్రధానంగా ఆవిష్కరించనున్నారు.

**తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యానికి తెర రూపం**

ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని కొమురయ్యలోని ధైర్యం, నిబద్ధత, పోరాట పటిమ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. సాధారణ రైతు నుంచి ప్రజా ఉద్యమానికి ప్రతీకగా ఎదిగిన ఆయన జీవిత ప్రయాణాన్ని భావోద్వేగంతో పాటు వాస్తవికతకు దగ్గరగా తెరకెక్కించేందుకు చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

**ప్రజలే నిర్మాతలు.. చరిత్రలో భాగస్వాములు**

ఈ చిత్రాన్ని కేవలం ఒక నిర్మాణ సంస్థ ప్రాజెక్టుగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో నిర్మించే చారిత్రక ప్రయత్నంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులు నిర్ణయించారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో భాగస్వాములు కావాలనుకునే వారికి రూ.10 వేలతో సహనిర్మాతగా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే ఈ మహత్తర ప్రయత్నంలో ప్రజలు భాగస్వాములు కావాలని చిత్రబృందం పిలుపునిచ్చింది.

**నాటి తెలంగాణ.. కళ్లముందు కనిపించేలా**

చిత్రీకరణలో సహజత్వానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అప్పటి పల్లెల వాతావరణం, రైతుల జీవన విధానం, సామాజిక పరిస్థితులు, భూస్వామ్య వ్యవస్థ, ప్రజా ఉద్యమాల ప్రభావాన్ని సహజమైన దృశ్యాలతో తెరపై ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**కొమురయ్య పేరు కాదు.. ఓ పోరాట స్ఫూర్తి**

చరిత్ర పుటల్లో నిలిచిపోయిన కొమురయ్య జీవితాన్ని నేటి తరానికి చేరువ చేయడంతో పాటు, ఆయన త్యాగం వెనుక ఉన్న ప్రజా సంకల్పాన్ని ప్రపంచానికి చాటడమే ఈ చిత్రం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను దృశ్యరూపంలో భద్రపరిచే ఈ చిత్రం రాబోయే తరాలకు ఒక చారిత్రక సాక్ష్యంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సహనిర్మాతలుగా స్థానికుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సహనిర్మాతలు గంట శంకర్, కాసర్ల రాజు రెడ్డి, శంకర్ గౌడ్, గోకుల రాజిరెడ్డి, రాదండి బాలయ్య, మాతాంగి శ్రీనివాసరావు, ఆర్ల మల్లేష్, సాంబయ్య, దేవ భారతి, బోదాసు రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి



- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె.జీవన్‌కుమార్
- పోలీసు, ఎక్సైజ్ అధికారులతో సమావేశం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ఆగస్టు 30 (సింగిడి):** సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కరించేలా పోలీసు, ఎక్సైజ్ అధికారులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జె.జీవన్‌కుమార్ సూచించారు. ఈ మేరకు పోలీసు, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద కేసులు, ఎక్సైజ్ కేసులు, ఇతర రాజీ కేసులను జాతీయ లోక్‌అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం చేసుకునే అవకాశం ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత కక్షిదారులకు లోక్‌అదాలత్ ప్రయోజనాలను వివరించాలని సూచించారు. కేసుల పరిష్కారానికి పోలీసు, ఎక్సైజ్ అధికారులు తమవంతు సహకారం అందించాలని కోరారు. లోక్‌అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు సత్వర న్యాయం లభిస్తుందని తెలిపారు. జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడిషనల్ ఎస్పీ ఏ.నరేష్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య పోస్టులపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం



**కోదాడ, ఆగస్టు 30 (సింగిడి):** మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిపై సీఎం పదవి కోసం క్షుద్రపూజలు చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో వ్యక్తిగత, అసత్య పోస్టులు పెట్టడం హేయమైన చర్య అని కోదాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్సకాని శరభేశ్వరరావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థాయి మరచి వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హయాంలో ఏం జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ఓర్వలేక రాజకీయాలు తెలియని వారితో ఇష్టానుసారంగా ఆరోపణలు చేయించడం నీచమైన రాజకీయమని విమర్శించారు. అభివృద్ధి పనుల్లో తేడాలు ఉన్నా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎవరైనా స్వేచ్ఛగా ప్రశ్నించవచ్చన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హయాంలో మట్టి, ఇసుక దందాలతో పాటు పలు పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రజలు విసిగిపోయి భారీ మెజార్టీతో ఓడించిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఇకపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిపై వ్యక్తిగత, అసత్య ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాషబోయిన భాస్కర్‌రావు, కోదాడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్తా గురవయ్య, పీఏసీఎస్ చైర్మన్లు నలజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, నాగిరెడ్డి, మహిళా సర్పంచ్ బల్లూరి స్నేహ, నాయకులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల కరపత్రాలు విడుదల

**సెప్టెంబర్ 5 నుంచి 8 వరకు ఘనంగా బోనాల ఉత్సవాలు**



**ఆమనగల్లు, ఆగస్టు 30 (సింగిడి):** కడ్తాల్ పట్టణ కేంద్రంలో వచ్చే నెల 05వ తేదీ నుంచి 08వ తేదీ వరకు నిర్వహించనున్న 2026వ సంవత్సరం బోనాల ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను కడ్తాల్ పట్టణంలోని పోచమ్మ ఆలయం వద్ద పోచమ్మ ఉత్సవ కమిటీ చైర్మెన్ సత్యం యాదవ్ మరియు సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి అభిషేక కార్యక్రమాన్ని పురస్కరించుకుని వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, పెద్దలు, యువకులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశమై బోనాల ఉత్సవాల తేదీలు, నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కడ్తాల్ పట్టణ కేంద్రంలో బోనాల ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క తేదీలలో 05వ తేది శనివారం కాటమయ్య బోనాలు, 06వ తేది ఆదివారం బీరప్ప, పెద్దమ్మ, ఈదమ్మ, మడేలు స్వామి మరియు మైసమ్మ బోనాలు, 07వ తేది సోమవారం గ్రామ దేవత పోచమ్మ బోనాలు మరియు ఉత్సవాలు, 08వ తేది మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాలు జరుగుతాయని తెలిపారు. ఈ నాలుగు రోజుల పాటు వివిధ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ మరియు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కడ్తాల్ పట్టణ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు పట్టణ ప్రజలు, యువత, వివిధ కుల సంఘాల నాయకులు, భక్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక ను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు అందజేశారు. నిర్వాహకులు జైపాల్ యాదవ్ ను ఘనంగా సత్కరించి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.

# సెప్టెంబర్ 3న కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి**



**మిర్యాలగూడ, ఆగస్టు 30 (సింగిడి):** సెప్టెంబర్ 3న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మిర్యాలగూడ పర్యటన మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు తిప్పన విజయసింహ రెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకురావడమేనని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, వ్యవసాయానికి అవసరమైన సమయంలో నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ప్రభుత్వ తీరును ప్రజల సమక్షంలో ఎండగట్టేందుకే పర్యటన జరుగుతోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, యువత, మహిళలు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అల్లుబెల్లి అమరేందర్ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి. యూసుఫ్, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి. ఇలియాస్ ఖాన్, ఎండి. మగ్దూం పాషా, పెద్ది శ్రీనివాస్ గౌడ్, మట్టపల్లి సైదులు యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, ధనావత్ బాలాజీ నాయక్, కుర్రా సేవ్యా నాయక్, అంగోతు హాతిరాం నాయక్, నిమ్మల నవీన్ రెడ్డి, చౌగాని బిక్షం గౌడ్, అమరావతి సైదులు, ఖాజా మొహినుద్దిన్, కొత్త మరెడ్డి, పేరాల కృపాకర్ రావు, పెండ్యాల పద్మ, షహనాజ్ బేగం, కోదాటి రమా, ధూళిపాళ కళావతి, నంద్యాల శ్రీరాం రెడ్డి, బంటు శ్రీనివాస్, ఆయిల వెంకన్న, ధీరావత్ పాచు నాయక్, ఎండి. షోయబ్, వాజీద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 30 (సింగిడి):** ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల సంగం కార్యాలయం నుండి సర్ ప్రక్రియపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఎ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్ ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువులోగా విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందచేసి సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాలపై ప్రతి రోజు నివేదికలు పంపాలని ఆదేశించారు. ప్రక్రియలో పారదర్శకత, జవాబు దారీతనం ఉండాలని నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. ఓటరులకు ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ప్రక్రియ కోసం నియమించిన ఎ.ఈ.ఆర్.ఓలకు శిక్షణ ఇవ్వాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పారదర్శకమైన తప్పులులేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యంగా జరుగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిటి అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల తీరుపై ఆగ్రహం.. బొల్లం మహాధర్నాకు పిలుపు

- కనకమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.. పోలీసులపై తీవ్ర ఆరోపణలు
- సెప్టెంబర్ 2న పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా : బొల్లం



**కోదాడ, ఆగస్టు 30 (సింగిడి):** నియోజకవర్గంలో పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ కేసులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆరోపించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి బాధితురాలు గంధం కనకమ్మ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ మెసేజ్‌లు పెట్టారనే కారణంతో ఉపేందర్‌ను హైదరాబాద్ నుంచి తీసుకొచ్చి పోలీసులు వేధించారని ఆరోపించారు. ఉపేందర్‌కు సోదరి అయినందుకే 30 ఏళ్లుగా పాన్ డబ్బా నడుపుకుంటూ జీవిస్తున్న కనకమ్మ డబ్బాను తొలగించడం దుర్మార్గమన్నారు. రాఖీ పండుగ సందర్భంగా న్యాయం కోసం నిరసన తెలిపిన మహిళలు, కుటుంబ సభ్యులపై పోలీసులు దాష్టీకంగా వ్యవహరించారని విమర్శించారు. టౌన్ సీఐ శివశంకర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గంజాయి దందాలు, అక్రమాలు పెరిగాయని ఆరోపించారు. గతంలో పోలీసుల వ్యవహారశైలిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలపై స్పందించని పోలీసులు సామాన్యుల జీవనాధారాలను తొలగించడంలో మాత్రం అత్యుత్సాహం చూపుతున్నారని విమర్శించారు. బాధిత మహిళకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేసిన ఆయన, పోలీసుల ఏకపక్ష వైఖరి, అక్రమ కేసులకు నిరసనగా సెప్టెంబర్ 2న కోదాడ పోలీస్‌స్టేషన్ ఎదుట సహచర, ప్రజాస్వామిక పక్షాలతో కలిసి భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. చట్టపరమైన న్యాయపోరాటంతో పాటు ప్రజాక్షేత్రంలోనూ బాధితుల పక్షాన పోరాడతామని స్పష్టం చేశారు.

# మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా రాకేష్ ఎనమాల



**తొర్రూరు, ఆగస్టు 30 (సింగిడి):** మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా గోపాలగిరి గ్రామానికి చెందిన రాకేష్ ఎనమాల, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండాల బిక్షం లు ఏకగ్రీవంగా ఎన్నిక ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మాల మహానాడు అధ్యక్షులు రాకేష్ ఎనమాల మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, పి.వి. రావు, ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని మాలల సమస్యలు, హక్కుల కోసం నిరంతరం పోరాడతానని, జిల్లాలోని సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ మాల మహానాడును మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దాసరి ప్రకాష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన



**గోపాల్‌పేట్, ఆగస్టు 30 (సింగిడి):** మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆత్మ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కల్పించారు. నానో యూరియా, నానో డీఏపీ వినియోగంపై డెమో నిర్వహించి, వాటిని పంటలకు ఏ విధంగా వినియోగించాలి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు రైతులకు వివరించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న రకం వరి ఏడు రకాల విత్తనాలు, వాటి సాగు, నమోదు విధానంపై అవగాహన కల్పించారు. వరి పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై కూడా శిక్షణ ఇచ్చారు. పురుగులు, తెగుళ్లను గుర్తించడం, అవసరమైనప్పుడు మాత్రమే పురుగుమందులను వినియోగించడం, జీవ నియంత్రణ పద్ధతులను పాటించడం వంటి అంశాలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ భాషమోని, వ్యవసాయ విస్తరణ అధికారి జె. జితేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బంగారయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, ఎరువులను శాస్త్రీయ పద్ధతిలో ఉపయోగిస్తూ సమగ్ర సస్యరక్షణ విధానాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు సూచించారు.

# మాతృభాష పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**చింతపల్లి, ఆగస్టు 30 (సింగిడి):** మండల కేంద్రంలోని ఏజేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి. ధనరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. ధనరాజు మాట్లాడుతూ తెలుగు భాషకు ఎంతో విశిష్టమైన చరిత్ర, సాహిత్య వైభవం ఉందని తెలిపారు. నేటి సమాజంలో తెలుగు భాష ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మాతృభాషను గౌరవిస్తూ, తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగు భాష వికాసానికి విశేష సేవలందిస్తున్న కళాశాల తెలుగు అధ్యాపకులు నోముల రామశర్మను ప్రిన్సిపాల్ బి. ధనరాజుతో పాటు అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. యల్. కీర్తి కుమార్, వాసురాం, ప్రభాకర్ రెడ్డి, లింగస్వామి, రమేష్, శైలజ, బాబు లతో పాటు బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు




**వలిగొండ, ఆగస్టు 30 (సింగిడి):** మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో ముదిరాజుల కుల దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో బోనాల పండుగను మహిళలు సాంప్రదాయ బద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ బోనాల ఊరేగింపు అత్యంత కోలాహలంగా సాగింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి చల్లని చూపులు తమపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీళ్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బొడిగె లింగస్వామి, ఉపసర్పంచ్ బుంగమట్ల జయ పాండు, నీళ్ల మల్లేశం, నీళ్ల యాదయ్య, పెద్దగోని నరసింహ, నీళ్ల పాండు, నీళ్ల శ్రీనివాస్, పెద్దగోని శ్రీనివాస్, నీళ్ల లింగస్వామి, నీళ్ల శేఖర్ మరియు ముదిరాజు సంఘం పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇలా చేస్తే షుగర్ మాయం..!

ఆధునిక వైద్య విజ్ఞానం ప్రకారం, టైప్ 2 షుగర్ వ్యాధికి ప్రధాన కారణం ప్యాంక్రియాస్ లోపం కాదని, కేవలం 10-15% మాత్రమే. మిగిలిన 85-90% షుగర్‌కు కారణం శరీరంలో పేరుకుపోయిన అనవసర పదార్థాలు అని, ఇవి కణాలలో పేరుకుపోయి ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు దారితీస్తాయని తెలిపారు. ఈ ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను ఆహార నియమాల ద్వారా సరిదిద్దవచ్చని తెలుపుతున్నారు. షుగర్ అనేది భయంకరమైన భూతం కాదని, మనకుటుంబాలకే దానిని మన తెలుగు గడ్డ మీద నుంచి తరిమేయగలిగే సామర్థ్యం ఉందని తెలుపుతున్నారు వైద్యులు.

నీటి చికిత్స: నీటిని సరైన పద్ధతిలో, సరైన సమయంలో తాగడం షుగర్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉదయం నిద్రలేవగానే: రెండు గ్లాసుల నీళ్లు , ఒక గంట తర్వాత: మళ్ళీ రెండు గ్లాసుల నీళ్లు, భోజనానికి అరగంట ముందు: రెండు గ్లాసుల నీళ్లు, భోజనం తర్వాత ఒకటిన్నర గంట విరామం తీసుకుని: సాయంత్రం వరకు ప్రతి గంటకు ఒక గ్లాసు నీళ్లు, సాయంత్రం 5:30 గంటలకు: మరొకసారి రెండు గ్లాసుల నీళ్లుఈ పద్ధతిలో నీళ్లు తాగడం ద్వారా షుగర్ స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ప్రణాళిక సూచిస్తుంది.



ఉదయం అల్పాహారం: మొలకలు తీసుకోవడం ఉత్తమం. మొలకలు తినడానికి అరగంట ముందు: ఒక గ్లాసు పుదీనా, కొత్తిమీర, తులసి ఆకు జ్యూస్‌లో అర చెంచా లేదా ఒక చెంచా తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. పుదీనా, కొత్తిమీర ఎక్కువగా, తులసి తక్కువగా ఉండాలి. ఇది ప్రకృతి సిద్ధమైన ఔషధం లాంటిదని పేర్కొనబడింది. మొలకలు సాధ్యం కాకపోతే, నూనెలో వేయించని ఇంటి టిఫిన్లు (ఇడ్లీ వంటివి) చేసుకోవచ్చు.

మధ్యాహ్న భోజనం: 50% కూర, 50% అన్నం నిష్పత్తిని పాటించాలి. అంటే, 100 గ్రాముల అన్నం తింటే 100 గ్రాముల కూర తీసుకోవాలి. ఆకుకూరలు లేదా మీకు నచ్చిన కూరగాయలను ఎంపిక చేసుకోవచ్చు. ఉప్పు, కారం, నూనె వినియోగాన్ని ప్రస్తుత వాడకంలో సగానికి తగ్గించాలి. మాంసాహారం, వేపుడు కూరలు, నిల్వ పచ్చళ్లకు దూరంగా ఉండాలి.

సాయంత్రం పానీయం: సాయంత్రం 4:30 గంటలకు: ఒక గ్లాసు మునగాకు, కరివేపాకు జ్యూస్ తాగాలి.రాత్రి భోజనం: రాత్రిపూట కేవలం పండ్లను మాత్రమే తీసుకోవాలి. జామ, బొప్పాయి, పుచ్చకాయ, కీరదోస, కర్బూజా వంటి నీటి శాతం, పీచు పదార్థం ఎక్కువగా ఉండే పండ్లను ఎంపిక చేసుకోవాలి. షుగర్ ఉన్నవారు పండ్లు తినకూడదనే అపోహను తొలగించి, పొట్ట నిండా పండ్లు తినడం వల్ల షుగర్ తగ్గడమే తప్ప పెరిగే అవకాశం లేదని తెలుపుతున్నారు.

## ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులకు
# నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్ ఫ్రీ!

ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్.. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌తో జట్టు కట్టింది. తన ప్లస్ లాయల్టీ మెంబర్లకు నెట్‌ఫ్లిక్స్ మొబైల్‌ప్లాన్‌ను ఉచితంగా అందించనుంది. నెలవారీ షాపింగ్ ఆధారంగా ఈ రివార్డును ఇవ్వనుంది. ఆగస్టు 1 నుంచి కొత్త రివార్డు ప్రోగ్రామ్‌ను ప్రారంభించనుంది. ఒక క్యాలెండర్ నెలలో నాలుగు సార్లు రూ. 299, లేదా అంతకంటే ఎక్కువ మొత్తం షాపింగ్ చేసిన వినియోగదారులకు ఈ మొబైల్ ప్లాన్ ఉచితంగా లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో ఆర్డర్లకు ఇది వర్తిస్తుంది. నాలుగో ఆర్డర్ పూర్తయిన నాటి నుంచి 30 రోజుల పాటు మొబైల్ ప్లాన్ చెల్లుబాటు అవుతుంది.

**వన్‌ప్లస్ నుంచి ఎంట్రీ లెవల్ స్మార్ట్‌ఫోన్.. ఫీచర్లు ఇవే**

ఆ తదుపరి నెల కూడా నిర్ణీత ఆర్డర్ల విలువ దాటగానే నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయొచ్చు. ప్రతి




స్టాక్ మార్కెట్
Stock Market

నెలా 4 ఆర్డర్లు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రయోజనాన్ని ఉచితంగా కొనసాగించొచ్చు. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు కానివారూ ఈ ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందుకోసం 12 నెలల వ్యవధిలో 15 ఆర్డర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడే ప్లస్ మెంబర్‌షిప్‌కి అర్హత సాధిస్తారు. అయితే, మొబైల్ ప్లాన్‌లో ఒక మొబైల్/టాబ్లెట్‌లో ఏదో ఒకదాంట్లో మాత్రమే చూసేందుకు వీలవుతుంది. టీవీ లేదా ఇతర ప్లాన్‌లకు అప్‌గ్రేడ్ చేయడానికి కుదరదు. నెలలో 4 ఆర్డర్లు పూర్తయ్యాక ఫ్లిప్‌కార్ట్ యాప్‌లో My Accounts> Plus Page> Netflix Pageకి వెళ్లాలి. అక్కడ Claim Now పై క్లిక్ చేసి, మీ ఫోన్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడీ ద్వారా లాగిన్ అయ్యి ఆఫర్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు.

# మా ఏఐ మోడల్.. 3 కంపెనీలను హ్యాక్ చేసింది

క్లాడ్ చాట్‌బాట్ సృష్టికర్త, ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఆంథ్రోపిక్ సంచలన విషయాన్ని బయటపెట్టింది. టెస్టింగ్ దశలో ఉన్న తమ ఏఐ మోడళ్లు పొరపాటున మూడు ఇతర కంపెనీల నెట్‌వర్క్‌లలోకి ప్రవేశించి హ్యాక్ చేశాయని ప్రకటించింది. తమ ఏఐ వ్యవస్థ ఇంకో ఏఐ కంపెనీ మోడల్‌ను హ్యాక్ చేసిందని చాట్‌జీపీటీ రూపకర్త ఓపెన్‌ఏఐ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో.. తాము కూడా అప్రమత్తమై సైబర్‌సెక్యూరిటీ సమీక్ష చేపట్టినట్లు తెలిపింది. రికార్డులు పరిశీలిస్తుండగా.. ఈ ఏడాది ప్రారంభంలో హ్యాకింగ్ జరిగినట్లు గుర్తించామంది.

హ్యాకింగ్ వల్ల ప్రభావితమైన సంస్థలను

**ఆంత్రోపిక్**

తాము ఇప్పటికే సంప్రదించామని ఆంథ్రోపిక్ వెల్లడించింది. అయితే వాటి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఆయా సంస్థలు బలహీనమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం వల్ల వాటి మౌలిక సదుపాయాలను క్లాడ్ దెబ్బతీసిందని పేర్కొంది. ఇది దురుద్దేశంతో చేసిన పని కాదని.. ఒక మోడల్ సామర్థ్యం ఏమిటో తెలియాలంటే దానిని విడుదల చేయడానికి ముందు భద్రతా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. ఆ సమయంలో అనుకోకుండా ఈ సైబర్ భద్రత ఘటన చోటుచేసుకున్నట్లు




వివరించింది. దీంతో అత్యాధునిక ఏఐ మోడళ్లతో సైబర్ భద్రతకు సవాళ్లు ఏర్పడవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

## పీఎం కిసాన్ పథకంపై
# బిగ్ అప్డేట్..
### అప్పటివరకు కొనసాగింపు.. అకౌంట్లోకి ఎంతంటే..?



అకౌంట్లోకి దేశంలోని రైతులకు భారీ గుడ్ న్యూస్. పీఎం కిసాన్ పథకంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో రైతుల కోసం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతులకు ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకాన్ని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026-27 నుండి 2030-31 వరకు ఈ పథకం కొనసాగించాలని నిర్ణయించింది. ఈ పథకం కోసం మొత్తం రూ. 3.15 లక్షల కోట్లు కేటాయించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో పీఎం కిసాన్ పథకం 2031 వరకు యథావిధిగా కొనసాగనుంది.

**2019లో ప్రారంభమైన పథకం**

పీఎం కిసాన్ పథకాన్ని మోదీ ప్రభుత్వం ఫిబ్రవరి 2019లో ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి రూ. 6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. మూడు విడతలుగా వీటిని నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్నారు. ఆధార్ ధృవీకరణ, డిజిటల్ ధృవీకరణ, పటిష్టమైన డీబీటీ (ఐడీ) వ్యవస్థ ద్వారా ఈ పథకంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అమలు చేస్తున్నారు. రైతులు వ్యవసాయ పెట్టుబడులను పెంచుకోవడానికి, వారి జీవనోపాధిని బలోపేతం చేసుకోవడానికి ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు ఈ పథకం కింద 23 విడతల ద్వారా రూ. 4.47 లక్షల కోట్లకు పైగా నిధులను రైతులకు కేంద్ర అందించింది. ఇటీవల 23వ విడత కింద రూ. 18,984 కోట్లకు పైగా విడుదల చేయగా. దీని ద్వారా 9.49 కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారు.

**మహిళా రైతులే ఎక్కువమంది..**

పీఎం కిసాన్ పథకం కింద మహిళా రైతులకు రూ. 1.06 లక్షల కోట్లకు పైగా అందాయి. పీఎం కిసాన్ కింద లబ్ధి పొందుతున్నవారిలో దాదాపు ప్రతి నలుగురిలో ఒకరు మహిళా రైతు ఉన్నారు. పీఎం కిసాన్ కింద అందించిన సాయాన్ని రైతులు విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల, వ్యవసాయ యంత్రాలు, ఇతర వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చు. 92 శాతం కంటే ఎక్కువ మంది లబ్ధిదారులు ప్రభుత్వం అందించే సొమ్మును వ్యవసాయ కార్యకలాపాలు, వ్యవసాయ పెట్టుబడి కోసం వినియోగించుకున్నట్లు తెలింది. సుమారు 85% మంది లబ్ధిదారులు తమ వ్యవసాయ ఆదాయం మెరుగుపడిందని, అనధికారిక రుణాలపై ఆధారపడటం తగ్గిందని ప్రభుత్వం చెబుతోంది. దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాల్లో అతిపెద్ద పథకంగా ఇది నిలిచింది. కాగా పీఎం కిసాన్ 24వ విడత సొమ్ము అక్టోబర్‌లో విడుదలయ్యే అవకాశముంది.



### నిరుపేద కుటుంబాలకు అండగా
## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఆర్థిక ఇబ్బందులతో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిన రెండు కుటుంబాలకు అండగా నిలిచి ఉప్పల వెంకటేష్ మానవత్వాన్ని చాటుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కల్వకుర్తి మున్సిపాలిటీ 14వ వార్డు గాంధీనగర్‌కు చెందిన నరసింహ చారి, శ్రీనివాస్ చారి కుటుంబాలు ఇళ్ల నిర్మాణం చేపట్టినా, సిమెంట్ కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేక నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ విషయాన్ని 14వ వార్డు కౌన్సిలర్ బావాండ్ల మంజుల మధు, ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. కుటుంబాల పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ స్పందించి, రెండు కుటుంబాల ఇళ్ల నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేందుకు అవసరమైన 100 బ్యాగుల సిమెంట్‌ను అందజేశారు. దీంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిలిచిపోయిన తమ ఇళ్ల నిర్మాణ పనులను కొనసాగించే అవకాశం లభించిందని బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సాధ్యమైనంత మేర అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో ఇళ్ల నిర్మాణం నిలిచిపోయిన కుటుంబాలకు సహాయం అందించడం తనకు సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం ద్వారా వారి జీవితాల్లో కొంతైనా మార్పు తీసుకురావచ్చని, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని రెండు కుటుంబాలు సంతోషంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. సిమెంట్ సహాయం అందడంతో నరసింహ చారి, శ్రీనివాస్ చారి కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ అందించడం ఎంతో విలువైన సహాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్, గాంధీనగర్ కాలనీకి చెందిన బ్రహ్మచారి, శేఖర్, చోటు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు
## మామిడిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** మండలంలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ కూన లతా సాగర్ సోమవారం అభినందించారు. జిల్లా స్థాయి శిక్షణ శిబిర ఎంపికల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎన్. సాత్విక,డీ. నిత్యశ్రీ,ఆర్. విశాల్,కే. లక్షిత్‌లను పాఠశాల సిబ్బందితో కలిసి సత్కరించారు. శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబరిచిన ఇద్దరు క్రీడాకారులు కూన లక్షిత్ నందిగామ, సాత్వికరాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూన లతా సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మాక్లూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కైరంకొండ బాబు మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పాఠశాల తరఫున అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ,పట్టుదల,ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు వీ. భారతి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేయడం,కష్టపడి శ్రమించడం వల్లే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాబోయే పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీ. భారతిని కూడా సర్పంచ్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తరిగొప్పుల చిరంజీవి,కూన సాగర్,భోజేందర్,లింగన్న,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు
### ధన్వంతరి ఆరాధనోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** రాఘవేంద్ర స్వామి మఠం అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి మఠంలో గత 3 రోజులుగా కొనసాగుతున్న ధన్వంతరి ఆరాధన ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత సంవత్సరం శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారి కరకముల చేత ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించాలని గుర్తు చేశారు దేశంలోనే రెండో ధన్వంతరి ఆలయం కావడం ఇందూరు ప్రజల అదృష్టం అన్నారు. ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు పవన్ ముందడ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** నిజామాబాద్ జిల్లా ఎంఐఎస్ (మండల సమన్వయకర్తలు) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, మండల సమన్వయకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన కార్యవర్గం నిర్ణయించింది. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా సి హెచ్. ప్రసాద్, జనరల్ సెక్రెటరీగా మచ్చ నవీన్, ట్రెజరర్‌గా సోమ రాజు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కే. చిన్న రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎం. శంకర్, నిర్వహణ కార్యదర్శిగా షాబాజ్, సలహాదారుగా ఎబ్నెజెర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంఐఎస్ సభ్యుల సంక్షేమం, హక్కులు , సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు సమయం కేటాయించాలి

## 2కే రన్.. ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి




**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలబాలికల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిం చడంతో పాటు, వారిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహి స్తున్న క్రీడా కార్యక్రమాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలో 2ఖ రన్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ చౌరస్తా వద్ద బాలురు, బాలికల కోసం తొలి సారిగా నిర్వహించిన 2కే రన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. చిన్నా రులు, విద్యార్థులు, యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై 2కే రన్ పోటీలను జెండా ఊపి లాంఛనంగా ప్రారం భించారు. అనంతరం క్రీడాకారులు ఉత్సాహంగా పరుగులు తీస్తూ పోటీలో పాల్గొన్నారు. హైదరాబాద్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో క్రీడాకారుల సందడి నెలకొంది. పోటీల అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన బాలబాలికలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల వల్ల కేవలం శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక వికాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయ కత్వ లక్షణాలు కూడా పెంపొందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని, చిన్న వయస్సు నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారిని గుర్తించి తగిన ప్రోత్సాహం అందిస్తే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశం ఉంటుందని అన్నారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు క్రీడా సంఘాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సమాజంలో క్రీడా వాతావరణాన్ని పెంపొందించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందిం చారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ 2ఖ రన్ కార్యక్రమం బాలబాలికల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, వారిలోని క్రీడా ప్రతిభను వెలికితీ యడానికి వేదికగా నిలిచింది. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పరుగులు తీసి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో, మున్సిపాలిటీ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్, మాజీ చైర్మన్ ఎద్మ సత్యం, పట్టణ, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, నాగర్ కర్నూల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వాహకులు, క్రీడా సంఘం సభ్యులు, కార్యకర్తలు, క్రీడాకారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలు విన్నాం అమలుకై పోరాడుదాం



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండల కేంద్రంలో ఆదివారం నాడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్నాక సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే రెండవ తేదీన వెంటనే ప్రకటిస్తామని హామీలు ఇచ్చిన తెలంగాణ రెండవ పిఆర్సిని 51% ఫిట్మెంట్తో, అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఆరు డీజిలను ప్రకటించాలని అన్నారు. వారి మేనిఫెస్టోలో ప్రకటించిన మాటకు కట్టుబడి సిపిఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమును పునరుద్ధరించాలని అదేవిధంగా గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన 317 జీవో ద్వారా ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలను వారి హామీ మేరకు ప్రకటించాలని అప్పటి ప్రతిపక్ష నాయకుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2008 డీఎస్సీ వారికి రెగ్యులర్ ఉపాధ్యాయులుగా పరిగణించాలని, వారు తీసుకువచ్చిన హెల్త్ స్కీమును పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఇప్పటివరకు హామీలు విన్నం ఇక వినేది లేదు అమలుకై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కోసం సెప్టెంబర్ ఒకటవ తేదీ నాడు ఏర్పాటు చేసిన మహా ధర్నాలో ఉపాధ్యాయులు నారాయణపేట జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని అమలుకై పోరాడుదమని పిలుపు నిచ్చారు. వెంటనే ఇచ్చినామీలను అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, మద్దూరు మండల అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, నారాయణపేట మండలం అధ్యక్షులు ఎం రఘువీర్, దామరగిద్ద మండల అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, కృష్ణ మండల అధ్యక్షులు డి శేఖర్, మరికల్ మండల ప్రధాన కార్యదర్శి ముస్తఫా, అఖిల్ , తిరుపతిరెడ్డి, రవికుమార్, కే. నరేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న నందిపేట్‌లో జిల్లాస్థాయి యోగాసన పోటీలు
### యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐశ్వర్య కాలే



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** :యోగా అసోసియే షన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నందిపేట్ లోని ఉజ్వల హైస్కూల్ లో 17వ నిజామాబాద్ జిల్లా స్థాయి యోగాసన పోటీలను నిర్వహిస్తున్నట్లు యోగా అసోసియే షన్ ప్రెసిడెంట్ ఐశ్వర్య కాలే తెలిపారు. ఈ పోటీలు 8 సంవత్సరాల నుండి 80 సంవత్సరాల మధ్య వయస్కులకు వివిధ కేటగిరీల వారీగా బాల బాలికలు, స్త్రీ పురుషులు విడివిడిగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ముం దుగా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పోటీలకు వచ్చేటప్పుడు తమ వెంబడి ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్ కాపీ, మూడు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు వెంట తీసుకురావా లన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు సెప్టెంబర్ 12, 13 న జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన మరింత సమాచారం కోసం ప్రెసిడెంట్ ఐశ్వర్య కాలే సెల్ 8106420241, ప్రెసిడెంట్ టీ. వీ ప్రవీణ్ నాయుడు, సెక్రటరీ గంగాధర్ 8074982200 నంబర్లకి సంప్రదించాలన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి (సింగిడి):** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మేనకోడలు వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహ వేదికకు చేరుకున్న ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి దోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దాంపత్య జీవితంలో వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పరస్పర ప్రేమానురాగాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వివాహ వేడుకకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివాహ వేడుక సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సందడి నెలకొంది. రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబ వివాహ వేడుకకు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వారి రాకతో వివాహ వేడుక మరింత ప్రత్యేకంగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, దోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి నిల్వ ట్యాంకుల శుద్ధికరణ



**కల్వకుర్తి (సింగిడి):** వెల్దండ మండలంలోని అల్లం తోట బావి తండా గ్రామంలో తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో పరిశుభ్రపరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువ చ్చారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీరు అందిం చాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో అందుబాటులోకి తీసుకువచ్చిన జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో గ్రామాల్లోని తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరుస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ట్యాంకుల్లో కొంతకాలంగా పేరుకుపోయిన మురికి, వ్యర్థాలు, ఇతర అవశే షాలను ప్రత్యేక యంత్రాల ద్వారా తొలగించి ట్యాంకులను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. తాగునీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించ వచ్చని, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , అల్లం తోట బావి తండా సర్పంచ్ రోజా అరుణ్ కుమార్, తండా ఉప సర్పంచ్ , విజయ్ కుమార్ , వార్డు సభ్యులు జంకు , పల్సింగ్, పాండు, గ్రామ నాయకులు శంకర్ సుధీర్ లక్ష్మణ్ రమేష్ రామ్లాల్ లాల్య తర్యా , తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని గ్రామస్తులు కోరారు.

## గన్యానాయక్ తండాలో ఉచిత ఆరోగ్య శిబిరం



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** జక్రాన్ పల్లి మండలోని గన్యా నాయక్ తండాలో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించారు. డాక్టర్ ఆజ్మీర ప్రకాష్, డాక్టర్ అజ్మీర శైలజ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు దూరిబాయి, బిక్యానాయక్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన శిబిరంలో లక్ష్మీశైలజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్, నిజామాబాద్ ప్రముఖ వైద్యులైన డాక్టర్ శైలజ స్త్రీ రోగ నిపుణురాలు, కళ్యాణి, చంద్రమోహన్, హృదయ నిపుణులు కూరుపాటి కార్తీక్, కళ్యాణ్,ఊపిరి తిత్తుల నిపుణులు రాజేశ్వర్, వైష్ణవి అతిర,ప్రభుత్వ మెడికల్ కాలేజీ సహాయక ప్రొఫెసర్ సుజాత తదితరులు పాల్గొన్నారు. రోగులకు ఉచితంగా మందులు అంధజేశారు. డా. అజ్మీర ప్రకాష్ పుట్టిన ఊరికి ఉపకారంలో భాగంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ప్రముఖ డాక్టర్ల బృందంతో మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. గ్రామానికి రూ. 2,30,000 "వైకుంఠ రతాన్ని " చేయించి ఇచ్చారని పైగా ఊర్లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సర ఉచితంగా దుస్తులు, పెన్నులు, బుక్స్ పంపిణి చేస్తున్నారని పైగా ఒకేకుటుంబంలో అందరూ డాక్టర్లేనని చెందర్ నాయక్, శంకర్ నాయక్ వివరించారు. డా. ప్రకాష్ హైదరాబాద్ లో సూరారం లో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి లో హృదయ రోగుల సీనియర్ కన్సల్టెంట్ 2010 లో చేరి ఇప్పటి వరకు 12,000 కంటే ఎక్కువ ఓ పెన్ హార్ట్, సర్జరీల తో పాటు గుండె (హార్ట్) లో స్టంట్స్ వేయడంతో ఎందరో మందికి ప్రాణాలు కాపాడిన "వైద్య నారాయనో హరి" అంటూ మా తాండ లో పుట్టిన "దేవుడని" చెప్పుకుంటారు.

# పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్ఠాపనలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



**కల్వకుర్తి (సింగిడి):** వెల్దండ మండలం, బర్కత్‌పల్లి గ్రామంలోశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్కి సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై అమ్మవారి ప్రతిష్టాపన అనంతరం శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు బర్కత్‌పల్లి గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు,భక్తి, ఆధ్యాత్మికతతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని అన్నారు,విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులకు ఆయన అభినందనలు తెలిపారు,అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందించేందుకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడు తూ,తమ ఆహ్వానం మేరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ అమ్మవారి ఆశీస్సులతో గొప్ప స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ పర్వతాలు,ఉప సర్పంచ్ నరసింహ,సీనియర్ నాయకులు బొజ్జయ్య, అల్లాజీ,కొండల్, లింగం,మల్లేష్,శ్రీశైలం,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రాజు, జంగయ్య,కొండల్ యాదవ్, చంద్ర శేఖర్ ఆలయ నిర్వాహకులు,గ్రామ పెద్దలు,యువత,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు 'చేయూత'నివ్వాలి

### – అఖిలపక్ష నాయకుల డిమాండ్
### – మగ్గాలు ఇచ్చారు..– ముడిసరుకు మరిచారు
### – మూలకు పడిన మగ్గాలు.. పట్టించుకోని అధికారులు
### – సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముట్టడికి పిలుపు





**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి)::** నారాయ ణపేట చేనేత కార్మిక సొసైటీలో కోట్ల కుంభకోణం అవినీతి జరిగిందంటూ అట్టి విషయాలను కరపత్రాల ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించిన సీపీఐ (ఎంఎల్), సి ఐ టి యు, బి ఎస్ పి, జేనసేన నాయకులు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు మగ్గాలు మంజూరు చేసినప్పటికీ, వాటికి అవసరమైన ముడి సరుకులు సరఫరా చేయకపోవడంతో ఆ మగ్గాలు మూలనపడి కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నారాయణపేట జిల్లా కేంద్రంలోని అఖిల పక్ష నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు సొసైటీల్లో సభ్యత్వం కల్పించడంతో పాటు పొదుపు, నేతన్న బీమా వంటి సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేసి నేతన్నకు చేయూత నందించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సెప్టెంబర్ 9న నిర్వహించ తలపెట్టిన 'జిల్లా కలెక్టరేట్ మహా ధర్నా'ను విజయవంతం చేయాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు నారాయణపేట పట్టణంలోని గాంధీనగర్, బురుడివాడితో పాటు పలు వీధుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు తమ గోడును నాయకుల ఎదుట వెళ్లబోసుకున్నారు.

**కార్మికుల ఆవేదన – నాయకుల ధ్వజం**

సరుకులు లేవు.. కూలీగా మారిన నేతన్న, ప్రభుత్వం మగ్గాలు ఇచ్చినా ముడి సరుకులు ఇవ్వలేదని, బయట కొందామంటే బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని కార్మికులు తెలిపారు. దీంతో ఇల్లు గడవక, షావుకార్ల దగ్గర తక్కువ కూలికి పని చేయాల్సి వస్తోందన్నారు.

**సొసైటీల్లో అవినీతి అక్రమాలపై ఆరోపణలు**

2009 నుండి 2026 వరకు చేనేత సొసైటీల ద్వారా రూ. 51 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని నాయకులు ఆరోపించారు. కార్మికుల నుంచి ఒక్క నూలుపోగు కూడా కొనకుండా ఇన్ని కోట్లు ఎలా బదిలీ అయ్యాయని, ఇందులో జౌళి శాఖ అధికారుల పాత్ర స్పష్టంగా ఉందన్నారు.

**పథకాల అమల్లో కోతలు**

నేసిన చీరలను సొసైటీలు కొనుగోలు చేయడం లేదని, త్రిఫ్ట్ (పొదుపు) పథకంలో ఒక మగ్గానికి ఇద్దరికి అర్హత ఉన్నా ఒక్కరికే అవకాశం ఇచ్చారని, సొసైటీ సభ్యత్వం, నేతన్న బీమా వర్తింపజేయడం లేదని మండిపడ్డారు. సొసైటీల అవినీతిపై, కార్మికుల హక్కుల కోసం జరిగే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ కలిసిరావాలని, సెప్టెంబర్ 9న జరిగే కలెక్టరేట్ ధర్నాకు చేనేత కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఇట్టి ప్రచారంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండ మీది బలరాం, చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కెంచి నారాయణ, జనసేన జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, గుడిసె నరసింహ, బహుజన సమాజ్ వాది పార్టీ (బిఎస్పి) నియోజక వర్గ అధ్యక్షులు దాసరి అశోక్, మదర్ థెరిసా సొసైటీ అధ్యక్షులు యూసుఫ్ తాజ్, చేనేత కార్మిక సంఘం నాయ కులు తుల్జారాం, హౌజీ, శ్రీకాంత్, తులసి (పట్టణ అధ్యక్షులు), సిపిఎం జిల్లా నాయకులు కె. కాశప్ప, నరహరి, సోఫీ మజార్ హుస్సేన్, తెలుగుదేశం పార్టీ నాయకులు యాబన్న చౌదరి, వద్ది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
31-8-2026

# కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసంలో 'మన్ కీ బాత్' వీక్షణ

## ప్రధాని సందేశం దేశ ప్రజల్లో స్ఫూర్తి, దేశభక్తిని నింపుతోంది: బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం



**కరీంనగర్, (సింగిడి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 137వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నివాసంలో ఆదివారం బీజేపీ నాయకులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సాయిని మల్లేశం 'మన్ కీ బాత్' ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోదీ ప్రతి నెలా అందించే 'మన్ కీ బాత్' సందేశం దేశ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని, దేశభక్తిని నింపుతోందన్నారు. సమాజంలో మార్పు కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న సామాన్యుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రధాని ప్రసంగంలోని అంశాలను స్ఫూర్తిగా తీసుకుని కరీంనగర్ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి వైద రామానుజం, వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, వినీత్, దయ్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుట్ట, రెడీహిల్స్ కాలనీ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

## ప్రజల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న



**కరీంనగర్, (సింగిడి):** 11వ డివిజన్‌లోని ఎర్రగుట్ట–రెడీహిల్స్ కాలనీ ప్రధాన రహదారి గుంతలమయంగా మారి రాకపో కలకు ఇబ్బందులు ఎదురవుతున్న సమస్యపై కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న వెంటనే స్పందించారు. స్థానికులు సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లడంతో కాంట్రాక్టర్‌తో మాట్లాడి రెండు, మూడు రోజుల్లోనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. శాశ్వతంగా సీసీ రోడ్డు నిర్మించే వరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారిపై మట్టి పోసి చదును చేసి సరిచేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని కార్పొరేటర్ తెలిపారు.

# జమ్మికుంటలో టిహెచ్‌డబ్ల్యుయు శిక్షణ తరగతులు



**జమ్మికుంట, (సింగిడి):** తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా కార్మికుల శిక్షణా తరగతులు జమ్మికుంట పట్టణంలోని పత్తి మార్కెట్లో జరిగాయి.
హమాలీ కార్మికుల శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన రైతు స్వరాజ్ వేదిక సభ్యులు కన్నెగంటి రవి తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, కరీంనగర్ జిల్లా బాధ్యులు మోహన్ మాట్లాడుతూ కార్మికులు ఐకమత్యంతోనే హక్కులు సాధిస్తారని ఎవరికోసం ఎవరు పోరాటం చేయాలని మన హక్కుల కోసం మనమే పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కార్మిక వర్గ పోరాటాలకు పురిటి గడ్డ అని రేపటి సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎఫ్ సి ఐ కార్మికుల తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# జెండాపై కవిరాజు' పుస్తకావిష్కరణ

## జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో కార్యక్రమం. పుస్తకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, (సింగిడి):** సంఘ శతాబ్ది సందర్భంగా జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ ఆధ్వర్యంలో 'జెండాపై కవిరాజు' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం భగవత్ నగర్‌లోని భగవతి పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం, దేశానికి సంబంధించిన అంశాలపై లోతైన అధ్యయనంతో రూపొందించిన కవితలను పుస్తక రూపం లోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అందరికీ సులభంగా అర్థమయ్యేలా కవితా సంపుటిని రూపొందించడం అభినందనీయమైన కృషి అని పేర్కొన్నారు. సాహిత్య, సాంస్కృతిక వికాసానికి జాతీయ సాహిత్య పరిషత్ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్ కార్యక్రమాలకు తన సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయ రాజు, పూర్వ అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాజుల రవీందర్, జిల్లా కార్యదర్శి నంది శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్‌కు చెందిన సామల కిరణ్, ప్రముఖ కవి గంద్ర లక్ష్మణ్ రావు, భగవతి పాఠశాలల చైర్మన్ బి. రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

## కౌన్సిలర్ వేధింపులే కారణం కుటుంబ సభ్యుల ఆరోపణ



**జమ్మికుంట, (సింగిడి):** హుజురాబాద్ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన గోస్కుల సత్యనారా యణ అనే వ్యక్తి శనివారం రాత్రి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్ప డ్డాడు. 19వ వార్డు కౌన్సిలర్ రాజ్ కుమార్ వేధింపుల వల్లనే సత్యనారాయణ ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వారి కథనం ప్రకారం.... హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన గోస్కుల సత్యనారా యణ నూతనంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. అయితే, అదే వార్డు కౌన్సిలర్ గోస్కుల రాజకుమార్ గత నాలుగు నెలలుగా భవన నిర్మాణాన్ని అడ్డుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.. పనులు జరుగుతున్న సమయంలో మున్సిపల్ సిబ్బందిని పంపించి సామగ్రిని సీజ్ చేయించడం, పనులను నిలిపి వేయించడం వంటి చర్యలతో వేధింపులకు పాల్పడేవా డని, కౌన్సిలర్ వేధింపులపై మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని కి కమిషనర్ కిషన్కు ఇతర ప్రముఖులకు విన్నవించిన వేధింపులు ఆగకపోవడంతో మనస్తాపానికి గురైన సత్యనారాయణ శనివారం సాయంత్రం బతుకమ్మ సౌద్ల వద్దకు చేరుకుని పురుగుల మందు తాగారు. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి హుటాహుటిన హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండ టంతో మెరుగైన వైద్యం కోసం బంధువులు జమ్మికుంట లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలిం చారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయమై కౌన్సిలర్ రాజ్ కుమార్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు



**ఖమ్మం, (సింగిడి):** ఖమ్మం నగరంలోని కైకొండాయిగూడెం సమీపంలోని మొగిలి పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన వివాహ వేడుకలో మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు పాల్గొన్నారు. వివాహ వేడుకలో నూతన వధూవరులు వేణుగోపాల్, వెంకట సౌజన్యలను ప్రత్యేకంగా ఆశీర్వదించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతుల దాంపత్య జీవితం సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు కొనసాగాలని ధూపాటి భద్రరాజు ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో మందపాటి శ్రీనివాస రాజు పలువురు పాల్గొన్నారు.

# కోళ్ల వ్యాన్ ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మృతి

## మృతురాలి కుటుంబానికి పరిహారం అందించాలని సీఎంవోకు విజ్ఞప్తి

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం.



**కరీంనగర్, (సింగిడి):** గంగాధర మండలం మంగంపేట బీసీ కాలనీకి చెందిన వ్యవసాయ కూలీలు పత్తి చేనులో పనులకు ఆటోలో వెళు తుండగా గంగాధర--కరీంనగర్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ర్యాకం లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ సమీపంలో వెనుక నుంచి వచ్చిన కోళ్ల వ్యాన్ ఆటోను ఢీకొట్టడంతో లింగాల దేవమ్మ (55) తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయప డగా కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం వెంటనే ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శిం చారు. మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం తరఫున పరిహారం అందించాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంగంపేట సర్పంచ్ లింగాల లింగయ్య, ఉపసర్పంచ్ నల్ల హనుమంతు, కాంగ్రెస్ నాయకుడు బైరిశెట్టి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్ల విక్రయం మెడికల్ షాపు సీజ్

## యజమాని కొమ్మ రాము అరెస్ట్..డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘన గుర్తింపు



**కరీంనగర్, (సింగిడి):** వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించిన ఆరోగ్య ఫార్మసీ మెడికల్ షాపును డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సీజ్ చేశారు. షాపు యజమాని కొమ్మ రామును కరీంనగర్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ మెమో జారీ చేశారు. ఈ నెల 28న డ్రగ్స్, హాష్ ఆయిల్, గంజాయి స్వాధీనం కేసులో తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేసి విచారించారు. విచారణలో నిందితుడు నితిన్‌కు కరీంనగర్‌లోని బ్యాంక్‌లైన్ సమీపం డీమార్ట్ వద్ద ఉన్న ఆరోగ్య ఫార్మసీ యజమాని కొమ్మ రాముతో పరిచయం ఉన్నట్లు, ఎలాంటి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా 'టపాల్–50' తదితర మత్తు టాబ్లెట్లను అధిక ధరలకు కొనుగోలు చేసినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఆ టాబ్లెట్లను నీటిలో కరిగించి సిరింజీల ద్వారా వినియోగించినట్లు విచారణలో తేలిందన్నారు. దీంతో పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్ ఆగస్టు 29న ఆరోగ్య ఫార్మసీలో తనిఖీలు నిర్వహించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించడం, విక్రయ వివరాలను సంబంధిత రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి షాపును సీజ్ చేశారు. ఆగస్టు 30న కొమ్మ రామును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, అధిక లాభం కోసం నితిన్‌కు ప్రిస్క్రిప్షన్ లేకుండా, రిజిస్టర్లలో నమోదు చేయకుండా టాబ్లెట్లు విక్రయించినట్లు అంగీకరించినట్లు తెలిపారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అరెస్ట్ మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు. కేసులో ఇప్పటికే స్వాధీనం చేసుకున్న టాబ్లెట్లు, సిరింజీలను డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపించి నివేదిక కోరినట్లు పోలీసులు తెలిపారు. నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు.

## రూ.50 లక్షల నిధులతో 58వ డివిజన్‌లో

# మురుగునీటి కాలువ, సీసీ రోడ్డు పనుల పరిశీలన

## మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, (సింగిడి):** నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్తో కలిసి 58వ డివిజన్‌లో అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ. 50 లక్షలతో చేపడుతున్న మురుగునీటి కాలువ, ఆర్‌సీసీ పైప్‌లైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న వారు, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అంతకుముందు డివిజన్‌లోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, నాయకులు సోహన్ సింగ్, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రూ.33 లక్షలతో తారు రోడ్డు

## ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, (సింగిడి):** తీగలగుట్టపల్లి రైల్వే గేట్ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో రోడ్డు సౌకర్యం సరిగా లేక ప్రజలు, ప్రయాణి కులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం లభించనుంది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుంచి రూ. 33 లక్షలు కేటాయించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. స్థానికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు అందుబాటులో లేవని సంబంధిత అధికారులు తెలిపిన నేపథ్యంలో, ప్రజలు మరింతకాలం ఇబ్బందులు పడకుండా మున్సిపల్ నిధులతో పనులు చేపట్టినట్లు మేయర్ తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే రైల్వే ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులకు రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో సేతుబంధన్ పథకం కింద తీగలగుట్టపల్లి వద్ద రైల్వే వంతెన నిర్మాణానికి సుమారు రూ. 150 కోట్ల నిధులు మంజూరై, పనులు వేగంగా కొనసాగుతున్నాయని మేయర్ పేర్కొన్నారు. నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్ప నకు ప్రాధాన్యత ఇస్తూ అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు సాదినేని లావణ్య మునిందర్, భారీ అపర్ణ జితేందర్, మున్సిపల్, రైల్వే అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రూ. 56.43 లక్షలు చెక్కుల పంపిణీ



**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, సోన్, మామడ, లక్ష్మణచందా, సారంగాపూర్, దిలావర్‌పూర్, నర్సాపూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు (CMRF) ద్వారా మంజూరైన చెక్కులను బీజేపీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొత్తం 226 మంది లబ్ధిదారులకు ?56,43,000 విలువైన CMRF చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మం డల నాయకులు, సర్పంచులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిపై బీజేపీ పాలకవర్గానికి చిత్తశుద్ధి లేదు

## ప్రజా సమస్యలపై చర్చించాలి

## వ్యక్తిగత దూషణలు తగవు

## సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, (సింగిడి):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకవర్గ సమావేశాల్లో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలే తప్ప, మాజీ మేయర్లు వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మార్కెట్ రోడ్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కూరుకుపోయిన మురుగునీటి కాలువను పరిశీలించిన అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో కేంద్రం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి ఓట్లు పొందిన బీజేపీ పాలకవర్గం, ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేయకుండా ఆధిపత్య పోరుకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సైతం కేంద్రం నుంచి వచ్చిన నిధులుగా చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నగర అభివృద్ధిపై బీజేపీ పాలకవర్గానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రం నుంచి కరీంనగర్ నగర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ తీసుకురావడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ప్రాజెక్టును మంజూరు చేయించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి చేయాలని నరేందర్ రెడ్డి కోరారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**కోడేరు (సింగిడి):** కొల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి ఫలితంగా, కేఎల్ఐ కాల్వల ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పేరు కుపోయిన జమ్ము, పిచ్చి మొక్కలు ఇతర అడ్డంకులను తొల గించే పనులు కొనసాగుతున్నాయి. కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు ప్రత్యేక చొరవతో, కాలువల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ సొప్పరి మల్లయ్య గోపాల్ రావు, అంకిరావుపల్లి రాములు, హుస్సేన్ నారాయణ కాలువల వెంట జరుగుతున్న పనులను పరిశీలించారు.

# గౌతమ్ జన్మదిన వేడుకలు



**అశ్వాపురం, (సింగిడి)::** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని కూరపాటి మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద అశ్వాపురం ప్రెస్ యూనియన్ సభ్యులు, మీ వార్త ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టాఫర్ గద్దల గౌతమ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దల గౌతమ్‌ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. అనంతరం ప్రెస్ యూనియన్ సభ్యులు జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. భద్రాచల సీతారామచంద్ర స్వామివారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో ప్రెస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూరపాటి చలప తిరావు, అధ్యక్షులు కల్లూరి నరసింహారావు, ఉపాధ్యక్షులు షేక్ నయీమ్, ప్రధాన కార్యదర్శి గడకారి రామకృష్ణ, సహాయ కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు, కోశాధికారి రామగిరి ఏకాంబరం, ప్రచార కార్యదర్శి జిల్లేపల్లి ప్రకాష్ చారి, కార్యవర్గ సభ్యులు గద్దల నాగేశ్వరరావు, బేతం రాము, సున్నం నరేష్, జూపల్లి ధ్రువకుమార్, మిత్రులు గద్దల భాను, పోడియం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

## కేకే కమిటీతో భేటీ అనంతరం తీపి కబురు.. సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన టఫ్ నేతలు



**జమ్మికుంట (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా పాల్గొ న్న ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీ జనరల్, జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి కోరారు. ఆదివారం ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూ లంగా స్పందించడం హర్షణీయమన్నారు. ఇటీవల కేకే కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కమిటీ నిర్ణయాలను వివరించిందని సంజీవరెడ్డి తెలిపారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, తెలంగాణ కోసం పోరాడిన వారికి 250 గజాల స్థలం, పెన్షన్, హెల్త్ కార్డులు, ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించే అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఉద్యమకారుల నుంచి దరఖాస్తులను సులభంగా స్వీకరించేందుకు ప్రత్యేకంగా వెబ్‌సైట్, పోర్టల్ ఏర్పాటు చేసి డిజిటల్ విధానంలో దరఖా స్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించినట్లు ఆయన తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం ముందుకు రావడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

### ఎఫ్ఐఆర్ ఉన్నవారితోనే గుర్తింపు పరిమితం చేయొద్దు

తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీస్ కేసులు, ఎఫ్ఐఆర్‌లు నమోదైన వారినే ఉద్యమకారులుగా గుర్తించడం సరికాదని సంజీవరెడ్డి అన్నారు. ఎలాంటి కేసులు నమోదు కాకపోయినా గ్రామాలు, మండలాల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు, ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి నిజమైన ఉద్యమకారుడిని గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామస్థాయి నుంచి ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాధన కోసం తమ జీవితాలను, సమయాన్ని, శ్రమను అంకితం చేసిన ఉద్యమకారులకు గుర్తింపు, గౌరవం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరునాగుల బీరయ్య, మాజీ సర్పంచ్ రాజ్‌కుమార్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ లాల్, , వనం సదానందం, తాళ్లపెల్లి సారయ్య, రిటైర్డ్ ఎస్ఐ రాజ అంకుశావళి, డి. వెంకటేశ్, మొత్కూరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం
Singidi సోమవారం 31-8-2026

# సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయికి కీలక బాధ్యతలు

**రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్ష నియామక ప్రక్రియలో సమన్వయకర్తగా పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే**






**సత్తుపల్లి, (సింగిడి):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి నియామక ప్రక్రియలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష నియామక సమన్వయకర్తగా ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవ ర్గంలోని తుర్క యాంజాల్ మున్సిపాలిటీలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థులు, విద్యార్థి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ విభాగాల నాయకులతో పాటు జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మట్టా రాగమయి దయానంద్ సమావేశమై నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎంపికపై వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడం, నాయకులు–కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేయడం వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమానికి కర్ణాటక శాసనమండలి సభ్యులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సి.వి. మోహన్ పరిశీల కుడిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర నిర్వహణ కమిటీ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి నియామకంపై నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల నుంచి సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి పార్టీ అధిష్ఠానానికి నివేదిక అందించనున్నట్లు సమావేశంలో తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు పార్టీ అధిష్ఠానం అప్పగించిన ఈ కీలక బాధ్యతపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

# హెచ్ఐవే పనులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం

**వంకరటింకర రహదారితో ప్రమాదాల ముప్పు.. భూసేకరణపై అధికారులను నిలదీత. రైతుల సమస్యలు పరిష్కరించాలి.. హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహిస్తా: కేంద్ర మంత్రి**



**చేవెళ్ల (సింగిడి):** హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి పనుల జాప్యంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చేవెళ్ల ప్రాంతంలో కొనసాగుతున్న జాతీయ రహదారి పనులను ఆయన పరిశీలించారు. పనులు ఎందుకు ఆలస్యమవు తున్నాయని అధికారులను ప్రశ్నించారు. రహదారి నిర్మాణంలో చోటుచేసుకుంటున్న వంకరటింకర మలుపులు, భూసేకరణ అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.. రహదారిలో మలుపులు ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలకు ఆస్కారం ఉందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారికి ఇరువైపులా ఎత్తు, పల్లాలు ఉండటం, ఒకవైపు సర్వీస్ రోడ్డు నిర్మించి మరోవైపు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రహదారి పనులపై మంత్రి అడిగిన ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడంతో కిషన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహిస్తానని, పూర్తి వివరాలతో హాజరుకావాలని సూచించారు. హైదరాబాద్––బీజాపూర్ జాతీయ రహదారి పనుల పురోగతిపై సమీక్షించి, స్థానిక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నూతన ఆసుపత్రిని సందర్శించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర

**న్యూ జెనెసిస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి హాజరు**



**సత్తుపల్లి, (సింగిడి):** సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్, యూపీఎస్ స్కూల్ రోడ్డులో నూతనంగా ప్రారంభించిన న్యూ జెనెసిస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించారు. ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. సత్తుపల్లి పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ జెనెసిస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు అత్యవసర సమయాల్లో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి మరింత అభివృద్ధి చెంది సత్తుపల్లి ప్రజలకు విస్తృత వైద్య సేవలు అందించాలని కోరుతూ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, అంకం రాజు, నరుకుల్ల శ్రీను, అమరవరపు కృష్ణారావు, చాంద్ పాషా, అజార్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ డొనేషన్ చేసిన అన్వర్ హైమద్ అన్నదమ్ములు

**నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కృతజ్ఞతలు వెల్లడి**
**మాసాయిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం రుణపడి ఉంటాం**





**వెల్దుర్తి, (సింగిడి):** మాసాయి పేట మండల కేంద్రంలో న శ్రీనివాస్ నగర్ కాలనీలోన 9వ వార్డులో వాటర్ ప్లాంట్ ఆవుల రాజు రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్ మాసాయి పేట మొహమ్మద్ అన్వర్, హైమద్, అన్నదమ్ములు అనుబంధం ఎప్పుడు మేము చదువుకున్న గ్రామంలో మా ప్రేమ అనురాగాలు గుర్తుండేలా వాటర్ ప్లాంట్ గ్రామ ప్రజల కోసం బహుమతిగా డొనేషన్ ఇచ్చాము అని స్టేషన్ మాసాయి పేట మొహమ్మద్ అన్వర్ హైమద్ అన్నదమ్ములు డొనేట్ చేశామని సందర్భంగా మాట్లాడారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ మా నాన్న ప్రేమ మీద ఉన్న ఆప్యాయత అప్పటినుండి సేవలు మాకు అందిస్తానే ఉన్నారు అలాగే ఈ వార్డులో మన గ్రామంలో నీటి కష్టాలు ఉన్నాయని స్టేషన్ మాసాయిపేట అన్వర్ అన్నదమ్ముల దగ్గరికి ఈ విషయం తీసుకెళ్లడం జరిగిందని అన్నారు వెంటనే మీ నాన్నగారి స్నేహపూర్వకం మర్చిపోలేని స్నేహమని మా జ్ఞాపకాలు అలాగే మేము చదువుకున్న గ్రామం మాసాయి పేట కావున మా సహాయాలు ఎల్లవేళలా ఎల్లప్పుడూ నిరంతరము కొనసాగుతూ ఉంటాయని అన్వర్, హైమద్, తో పాటు వారి పెద్దన్న అన్నదమ్ములు కలిసి ఐక్యంతో ముందుకు మా సహకారాలు ఉంటాయని మాసాయి పేట గ్రామ ప్రజలతో పంచుకున్నారు అదేవిధంగా ఆవుల రాజిరెడ్డి ఈ విషయం మా దృష్టికి తీసుకురాగానే వెంటనే అంగీకరించామని తెలిపారు ఇకముందు అయినా ఎల్లప్పుడూ ఇంకా మాకు సాధ్యమైనంతవరకు చదువుకున్న గ్రామానికి రుణపడి ఉంటామని గ్రామ సమక్షంలో మాట్లాడారు అనంతరం మాసాయి పేట గ్రామస్తుడిగా గ్రామ ప్రజల తరఫున ఆవుల రాజిరెడ్డి వాటర్ ప్లాంట్ డొనేషన్ చేసినందుకు వారికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా మాసాయి పేట గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి పాలకవర్గం ఆవుల రాజు రెడ్డికి, వాటర్ ప్లాంట్ డొనేషన్ చేసిన అన్వర్ అన్నదమ్ముల అందరికీ నూతన పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు

# నటుడు శివరామకృష్ణకు మట్టా దయానంద్ సన్మానం



**సత్తుపల్లి, (సింగిడి):** సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామానికి చెందిన షార్ట్‌ఫిల్మ్ దర్శకుడు, నటుడు శివరామకృష్ణకు ఘన సన్మానం లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో షార్ట్‌ఫిల్మ్ విభాగంలో బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్ అవార్డులు అందుకున్న సందర్భంగా ఆదివారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తుంబూరు గ్రామానికి చెందిన శివరామకృష్ణ షార్ట్‌ఫిల్మ్ రంగంలో ఉత్తమ దర్శకుడు, నటుడిగా అవార్డులు సాధించడం సత్తుపల్లి ప్రాంతానికే గర్వకారణమన్నారు. కళారంగంలో మరింతగా రాణించి, భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించా లని ఆకాంక్షించారు. యువత తమలోని సృజనాత్మక ప్రతిభను గుర్తించి కళలు, సాహిత్యం, సినిమా తదితర రంగాల్లో ముందుకు రావాలని ఆయన సూచించారు. ప్రతిభ కలిగిన స్థానిక కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. శివరామకృష్ణ మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి సన్మానించ డం ఎంతో ఆనందంగా ఉందని, ఈ ప్రోత్సాహం తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. భవిష్యత్తులో మంచి కథాంశాలతో షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించి మరిన్ని అవార్డులు సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా, కమల్ పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# పెండింగ్ ప్రాజెక్టులకు నిధులెప్పుడు?

**సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**
**మూసి ప్రక్షాళనకు గోదావరి జలాలే మార్గం..**
**షామీర్‌పేట్ రిజర్వాయర్ ప్రతిపాదన అమలు చేయాలి**

**ఘట్కేసర్, (సింగిడి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి దశాబ్ద కాలం పూర్తవుతున్నా సాగు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులకు తక్షణమే నిధులు విడుదల చేసి, పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలనే డిమాండ్‌తో సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ చేపట్టిన పాదయాత్ర రెండో రోజు ఘట్కేసర్, మేడిపల్లి మీదుగా ఉప్పల్‌కు చేరుకుంది. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో జహంగీర్ మాట్లాడారు. వ్యవసాయాధారిత యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగునీటి వసతులు లేక లక్షలాది మంది చిన్న, సన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బునాదిగాని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వల పనులకు నిధులు కేటాయించకపోవడంతో అవి మధ్యలోనే నిలిచిపోయా యని పేర్కొన్నారు. బస్వాపూర్, గంధమల్ల, చర్లగూడెం బహుళార్థసాధక ప్రాజెక్టులు నిధుల కొరతతో పెండింగ్‌లో ఉండటంతో సాగు, తాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నవాబుపేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి, అశ్వారాయిపల్లి నుంచి ఆలేరు ప్రాంతానికి నీరందించేందుకు నిర్మించిన కాల్వల్లో 15 ఏళ్లకు పైగా నీరు ప్రవహించకపోవడంతో అవి గడ్డి మొలిచి శిథిలావస్థకు చేరాయని అన్నారు. నారాయణపురం, చౌటుప్పల్ ప్రాంతాలకు కీలకమైన రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎందుకు ముందుకు సాగడం లేదో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆసిఫ్‌నగర్, బృందావనం కాల్వలను పునరుద్ధరించాలని కోరారు.

**మూసి ప్రక్షాళనకు గోదావరి జలాల అనుసంధానం**

మూసి సుందరీకరణ పేరుతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు కార్పొరేట్ లాభాలకే పరిమితమవుతున్నాయా అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని జహంగీర్ అన్నారు. భువనగిరి ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని విషపూరిత మూసి నీరు ప్రభావితం చేస్తోందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మూసి పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలు అందించడం ద్వారానే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మూసి ప్రక్షాళనతో పాటు గోదావరి జలాల అనుసంధానంపై సమగ్ర ప్రాజెక్టు నివేదికను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలోని షామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసి, అక్కడి నుంచి యాదాద్రి భువనగిరి ప్రాంతానికి గోదావరి జలాలు అందించే ప్రతిపాదనను అమలు చేయాలని కోరారు. పాదయాత్రకు మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా, ఘట్కేసర్, మేడిపల్లి మండల కమిటీల నాయకులు ఘన స్వాగతం పలికారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి వేలాది మంది రైతులు పాదయాత్రకు సంఘీభావంగా తరలివస్తారని జహంగీర్ తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అవనగంటి వెంకటేష్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, వనం ఉపేందర్ పాల్గొన్నారు. పాదయాత్ర బృందానికి స్వాగతం పలికిన వారిలో సీపీఎం మేడ్చల్ జిల్లా నాయకులు చింతల యాదయ్య, ఘట్కేసర్ నాయకురాలు సబిత, మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన, కర్రె జంగయ్య, కుమార్, అంజయ్యగౌడ్, పాపయ్య, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ పార్టీకి ప్రాతినిధ్యం వహిండం అదృష్టంగా భావించాలని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి కొనియాడారు. ఆదివారం ఆయన చేవెళ్ళ ఎం పి కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి జిల్లా కేంద్రంలోని రైల్వే జంక్షన్ ఆధునికరణ పనులను పరిశీలించిన అనంతరం జిల్లా పరిధిలోని తాండూర్ లో పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాధ్యతలను స్వీకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా రమేష్ నియమితులవడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో రమేష్ ఆధ్వర్యంలో పార్టీని మరింత సమన్వయంతో పటిష్టం చేయాలని సూచించారు. టైగర్ నరేం ద్ర, బద్దం బాల్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డిల కాలంలో ఈ ప్రాంతంలో వచ్చిన మెజా రిటీని గుర్తుచేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని మూడు నియో జకవర్గాల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 1980 జూలైలో బీజేపీ ఆవిర్భావ సమయంలో సర్వేశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డిలతో పాటు తాను మొదటి బీజేపీ జెండాను తీసుకున్నట్లు గుర్తుచేశారు. తాండూరు ప్రజలతో మమేక మైన బీజేపీ, మజ్లిస్ పార్టీతో పోరాడి గెలిచిన చరిత్ర కలిగి ఉందని, అందరూ సమష్టిగా పనిచేస్తే భారీ విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కుటుంబ దోపిడీని ప్రజలంతా చూశారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రాన్ని కమీషన్ల ప్రభుత్వంగా మార్చిందని విమర్శించారు. రియల్ ఎస్టేట్, కాంట్రాక్టులు, భవనాల నిర్మాణా లపై 30 శాతం కమీషన్ రేటు ఫిక్స్ చేసి మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకుంటు న్నారని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ నేడు 13 లక్షల కోట్ల అప్పుల్లో కొట్టుమిట్టాడుతోందని, రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా బెనిఫిట్స్ ఇవ్వలేని దారుణ పరిస్థితులు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వల్లే రాష్ట్రం ఈ స్థితికి చేరిందని మండిపడ్డారు. నరేంద్ర మోదీ హయాంలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని, దేశంలో ఉగ్రవాదాన్ని అణచివేయడం, అయోధ్యలో శాంతియుత వాతావరణంలో రామ మందిర నిర్మాణం ముస్లిం మహిళల హక్కుల పరిరక్షణ, పేదలకు ఉచిత బియ్యం, రైతులకు సబ్సిడీలు ఇస్తున్నందుకు మోదీ రాజీనామా చేయాలా అని రాహుల్ గాంధీని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దేశంలో తొలిసారిగా బీసీ బిడ్డ ప్రధానమంత్రి కావ డం, అవినీతి రహిత పాలన అందిస్తుండటమే కాంగ్రెస్‌కు కంటిలో నలు సుగా మా రిందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలను చూసిన ప్రజలు, ఇప్పుడు ఒక్క సారి బీజేపీకి సుపరిపాలన అందించే అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యకర్తల ందరు ఆత్మవిశ్వాసంతో, ఐకమత్యంగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజాస మ స్యలపై పోరాడి తెలంగాణలో బీజేపీ జెండా ఎగరేసేలా కృషి చేయాలని పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్‌నగర్‌లో గణనాథుడి ఉత్సవాలకు కొత్త జోష్..

**ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక**



**సుల్తానాబాద్, (సింగిడి):** సుల్తానాబాద్ పట్టణంలోని గణేష్ నగర్‌లో వినా యక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేం దుకు గణేష్‌నగర్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో నూ తన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉ త్సవ కమిటీ సభ్యులం దరి సమక్షంలో జరిగిన స మావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశా రు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా తాటి పెల్లి రా జు, కార్యదర్శిగా కోడూరి వెంకటేశం, ట్రెజరర్‌గా రా యల నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క మిటీ సభ్యులు నూతన కార్యవర్గానికి అభినంద న లు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూ తనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లా డుతూ గణేష్‌నగర్‌లో వినాయక ఉత్సవాలను భ క్తిశ్రద్ధలతో, ఐక్యతకు ప్రతీకగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడతామని పేర్కొన్నారు. గణేష్ ఉత్స వాలను విజయవంతంగా నిర్వహించేందుకు కాలనీ ప్రజలు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని వారు కోరారు. నూతన కార్యవర్గం ఏర్పాటుతో గణేష్ నగర్‌లో ఉత్సవాల సందడి మరింత పెరిగింది.

# కూలి చేసి చదివించిన తల్లి ఆశలు ఆవిరి..



**అనుమానాస్పద స్థితిలో శిరీష మృతి**
**చేతికొచ్చిన కూతురు మరణంతో కుటుంబానికి తీరని శోకం**
**పేదరికాన్ని ఎదురించి నర్సుగా ఎదిగిన యువతి..**
**హైదరాబాదులో ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా విధులు**
**చౌటివారిగూడెంలో విషాద చాయలు..**



**ములకలపల్లి, (సింగిడి):** పుట్టిన ఆరు నెలలకే తండ్రిని కోల్పోయింది.. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం.. అయినా చదువుపై ఉన్న ఆసక్తిని వదులుకోలేదు. కూలి పనులు చేసుకుం టూ తల్లి చదివించింది. కష్టాలను అధిగమించి నర్సింగ్ విద్యను పూర్తి చేసి.. హైదరాబాద్ తుక్కుగూడాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా ఉద్యోగం చేస్తూ జీవితంలో స్థిరపడుతున్న తరుణంలో శిరీష అనుమానాస్పద స్థితిలో మృత్యువాత పడ టం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇందు కు సంబం ధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాల ప్రకారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వా రావు పేట నియోజకవర్గం ములకల పల్లి మండలం చౌవిటిగూడెం గ్రామానికి చెందిన ఊకె బ్రహ్మయ్య, రామలక్ష్మి దంపతులకు ఇద్దరు సంతానం. కుమారుడు శివరాం, కుమార్తె శిరీష. శిరీష పుట్టిన ఆరు నెలలకే తండ్రి బ్రహ్మయ్య మృతి చెందడంతో కుటుంబ బాధ్యత మొత్తం తల్లి రామలక్ష్మిపై పడింది. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించడంతో పాటు తన పిల్లలను చదివిం చేందుకు ఆమె ఎంతో శ్రమించింది. చౌవిటిగూడెం గ్రామంలోని పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదివిన శిరీష.. ఆరు నుంచి పదో తరగతి వరకు అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసింది. అనంతరం 2021–22లో భద్రాచలం గిరిజన బాలికల సంక్షేమ కళాశాలలో ఒకేషనల్ ఎంఎల్‌టీ గ్రూపులో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. చదువును కొనసాగించిన ఆమె 2023–25 మధ్య భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో జీఎన్ఎం నర్సింగ్ కోర్సును పూర్తి చేసింది. చదువు పూర్తయ్యాక గత డిసెంబర్‌లో హైదరాబాద్‌కు వెళ్లిన శిరీష ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా ఉద్యోగంలో చేరింది. కష్టపడి చదివి తన కూతురు నర్సుగా స్థిరపడటంతో తల్లి రామలక్ష్మి ఎన్నో ఆశలు పెట్టుకుంది. తన కూతురి భవిష్యత్తు బాగుంటుందని కలలు కన్న ఆ తల్లికి శనివారం తెల్లవారుజామున శిరీష మరణవార్త పిడుగులా మారింది. కూతురి చదువు కోసం ఎన్నో ఏళ్లుగా కూలి పనులు చేస్తూ శ్రమించిన తల్లి.. తన కళ్ల ముందే ఎదిగిన బిడ్డను కోల్పోవడంతో కన్నీరుమున్నీరవుతోంది. శిరీష మరణవార్తతో చౌవిటిగూడెంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. పేదరికాన్ని ఎదురించి ఉన్నత స్థాయికి ఎదగాలన్న ఆమె ప్రయాణం అర్ధాంతరంగా ముగియడం గ్రామస్తులను కలచివేసింది. తల్లికి అండగా నిలిచి కుటుంబానికి ఆసరాగా ఉంటుందనుకున్న శిరీష ఇక లేదన్న వాస్తవాన్ని ఆ కుటుంబం జీర్ణించుకోలేకపోతోంది.

# సుంక్లిలో అన్నా బహు సాఠే విగ్రహ ఆవిష్కరణ

**సుంక్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి ఎమ్మెల్యే రామారావు పటేల్**





**నిర్మల్ ప్రతినిధి/భైంసా, (సింగిడి)::** భైంసా మండలం సుంక్లి గ్రామంలో సాహిత్య సామ్రాట్ శ్రీ అన్న బాహు సాఠే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్న బాహు సాఠే విగ్రహాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నభౌ సాఠే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన రచనలు, కవితల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. అన్న బాహు సాఠే రచనలు సామాజిక అసమానతలపై పోరాటానికి స్ఫూర్తినిచ్చాయని, అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. సుంక్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ. 80 లక్షల వరకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో బిజ్జూర్ నుండి పెంచికల్ పాడ్ వయ సుంక్లి బీటీ రోడ్డు, మరియు వంతెన నిర్మాణ పనులను ప్రారంభిస్తామని అలాగే వానల్ పాడ్ నుండి వంజర వరకు డబల్ నిర్మాణ పనులు పూర్తి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ముధోల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి రెండున్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వీవో భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, గోదాముల నిర్మాణాలకు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సుంక్లి గ్రామంలో కూడా దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే రామారావు పటేల్ హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అన్న బాహు సాఠే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామం సర్పంచ్ రత్న సత్తయ్య, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ ఎంఆర్‌పీఎస్ నాయకులు, అన్న బాహు సాఠే అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైస్ మిల్ కార్మికులకు అండగా కొత్త సంక్షేమ సంఘం ఆవిర్భావ కార్మికుల సంక్షేమమే లక్ష్యం

**అధ్యక్ష కార్యదర్శులుగా నీరటి శంకర్, వేగోళం శంకర్ గౌడ్ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రైస్‌మిల్ కార్మిక సంఘం**



**సుల్తానాబాద్, (సింగిడి)::** సుల్తానాబాద్‌లో రైస్‌మిల్ డ్రైవర్లు, గుమాస్తాలు, హమాలీలు, మహిళా కార్మికులు, బజార్ హమా లీలు, ఐకేపీ హమాలీలను ఏక తాటిపైకి తీసుకు వస్తూ రైస్‌మిల్ కార్మిక సంక్షేమ సంఘాన్ని ఏర్పా టు చేశారు. ఐఎన్‌టీయూసీ నేషనల్ సెక్రటరీ బా బర్ సలీమ్ పాషా ఆదేశాల మేరకు సంఘం ఏర్పా టు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కా ర్మికులకు లేబర్ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి సమస్యలను సమిష్టి గా పరిష్కరించేందుకు సంఘం కృషి చేయ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
**నూతన కార్యవర్గం..** గౌరవ అధ్యక్షుడిగా బాబర్ సలీమ్ పాషా, ముఖ్య సలహాదారుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సా యిరి మహేందర్, గౌరవ సలహాదారుగా పురం హ రికిషన్, అధ్యక్షుడిగా నీరటి శంకర్, ప్రధాన కార్య దర్శి గావేగోలంశంకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చొప్పరి శ్రీనివాస్, కన్నం ఎల్లయ్య, కార్యదర్శు లుగా రెడ్డి ఐల్లయ్య, పోచవేణి బాల కిషన్, జాయిం ట్ సెక్రటరీగా కంకణాల మహేష్, ఆర్గనైజింగ్ సెక్ర టరీగా చొప్పరి వెంకటేష్ బాధ్యతలు స్వీకరించా రు.

# ఐపీఎస్ పాఠశాలలో మెరవనున్న క్రీడా ప్రతిభ

**1 నుంచి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు కబడ్డీ.. ఖోఖో.. వాలీబాల్.. అథ్లెటిక్స్ పోటీలకు సుల్తానాబాద్ వేదిక**



**సుల్తానాబాద్, (సింగిడి):** మండల స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీలకు సుల్తానాబాద్ పట్టణంలోని ఇం డియన్ పబ్లిక్ పాఠశాల వేదిక కానుంది. సెప్టెంబ రు 1, 2, 3 తేదీల్లో మూడు రోజులపాటు వివిధ క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించ నున్నట్లు మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణ య్ తెలిపారు. సెప్టెంబరు 1న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనుండగా, సెప్టెంబరు 2న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. సెప్టెంబరు 3న బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ని ర్వాహకులు వెల్లడించారు.
**ఉదయం 9 గంటలకే రిపోర్టింగ్..**
పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఎ లిజిబిలిటీ ఫారంతో ఉదయం 9 గంటలకు ఇండి యన్ పబ్లిక్ పాఠశాలలో రిపోర్టు చేయాలని ఎస్ జీఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్ సూచించారు. నిర్ణీత సమయానికి క్రీడాకారులు హాజరై పోటీల్లో పాల్గొనాలని కోరారు. మండల స్థాయిలో అత్యు త్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపా రు. దీంతో విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిం చడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ సత్తా చాటుకునే అవకాశం లభించనుంది.

# పరుగెత్తింది 21.1 కి.మీ.. పంచింది ఆరోగ్య సందేశం!

**ఫిట్ ఇండియాకు బాటలు వేస్తున్న రఘునాథ్ వెరబెల్లి**



**మంచిర్యాల, (సింగిడి):** ఆరోగ్యమే అసలైన సంపద.. శారీరక దృఢత్వమే ఆరోగ్య కర సమాజానికి పునాది. నేటి ఉరుకుల పరుగు ల జీవితంలో వ్యాయామానికి దూరమ వుతున్న తరుణంలో.. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచేందుకు నిర్వహించిన 21.1 కిలోమీటర్ల మారథాన్ ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు ఆదివారం నిర్వహించిన ఈ హాఫ్ మారథాన్‌లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పాల్గొని పూర్తి చేశారు. రఘునాథ్‌తో పాటు మంచిర్యాలకు చెందిన మురికి వెంకట్, బుద్ది నేని స్వరుణ్, ఆయన కుమార్తె అరుణిమ కూడా 21.1 కి.మీ. పరుగును విజయవం తంగా పూర్తి చేశారు. కేవలం పరుగు పూర్తి చేయడమే కాకుండా.. ఆరోగ్యకర జీవనశైలిపై సమాజానికి సందేశం ఇవ్వడమే ఈ కార్యక్రమ ం ఉద్దేశంగా నిలిచింది. ఒకప్పుడు రోజువారీ జీవితంలో సహజంగానే శారీరక శ్రమ ఉండే ది. ప్రస్తుతం గంటల తరబడి కుర్చీలకే పరిమి తమవుతున్న ఉద్యోగాలు, పెరుగుతున్న డిజిట ల్ వినియోగం, వ్యాయామానికి సమయం కేటాయించకపోవడం, మారుతున్న ఆహారపు అలవాట్లు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నా యి. చిన్న వయసులోనే జీవనశైలి సంబంధిత సమస్యలు ఎదురవుతున్న పరిస్థితుల్లో వ్యాయామం, నడక, పరుగు వంటి వాటి ప్రాధా న్యం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువత, కుటుంబ సభ్యులు కలిసి మారథాన్‌లలో పాల్గొ నడం ద్వారా 'ఆరోగ్యం కోసం సమయం కేటాయించాలి' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చు.

**21.1 కి.మీ. అంటే క్రమశిక్షణకు పరీక్ష...**

హాఫ్ మారథాన్‌ను పూర్తి చేయడం అంత సులభం కాదు. నిరంతర సాధన, శారీరక సామర్థ్యం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, పట్టుదల అవసరం. ఒక్కరోజు ఉత్సాహంతో ఇంత దూరం పరుగెత్తడం సాధ్యం కాదు. దాని వెనుక రోజువారీ సాధన ఉంటుంది. అందుకే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం యువతకు క్రమశిక్షణ, లక్ష్యసాధనపై ప్రత్యక్ష అనుభవాన్ని అందిస్తుంది.

**ఫిట్ ఇండియా'కు ప్రజల భాగస్వామ్యం అవసరం**

మారథాన్ అనంతరం రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం, యోగా వంటి శారీరక కార్యకలాపాలను జీవనశైలిలో భాగం చేసుకోవాలని కోరారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికీ వ్యాయామం ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఫిట్ ఇండియా' పిలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**యువతకు ఓ స్పష్టమైన సందేశం**

మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్ వినోదం యువత దైనందిన జీవితంలో భాగమవుతున్న వేళ.. క్రీడలు, వ్యాయామం, యోగా, పరుగు వంటి కార్యకలాపాల వైపు వారిని మళ్లించాల్సిన అవసరం ఉంది. పెద్దలు ఆచరించి చూపితే యువత కూడా అనుసరించే అవకాశం ఉంటుంది. ఈ కోణంలో రఘునాథ్ వెరబెల్లి కుటుంబ సభ్యులతో కలిసి మారథాన్‌లో పాల్గొనడం ఆరోగ్య సందేశాన్ని మరింత బలంగా చాటింది.

**పరుగు కొద్దిసేపే.. ప్రభావం జీవితాంతం!**


మారథాన్‌లో పాల్గొన్నది కొద్ది గంటలే అయినా.. దాని ద్వారా వెలువడిన ఆరోగ్య సందేశం మాత్రం దీర్ఘకాలం ప్రజల్లో నిలిచే అవకాశం ఉంది. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రజల వ్యక్తిగత చొరవ కూడా అవసరం. ఆరోగ్యం దాని ఫలితం' అనే భావన ప్రతి ఇంటికి చేరినప్పుడే 'ఫిట్ ఇండియా' లక్ష్యం సార్థకమవుతుంది. ఆరోగ్యం కోసం పరుగెత్తిన అడుగులు.. ఆరోగ్య భారత్ వైపు పడిన ముందడుగులుగా మారాలని ఆకాంక్షిద్దాం.

# పేదింటి సొంతింటి కల సాకారం

**రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవం కందునూరిపల్లిలో గృహ ప్రవేశాలు చేయించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు**







**సుల్తానాబాద్, (సింగిడి):** పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభు త్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోం దని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుం ట విజయరమణరావు అన్నారు. సుల్తానాబా ద్ మండ లం కందునూరిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షల నిధులతో నూత నంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం స్థా నిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే.. లబ్ధిదారులతో మాట్లాడి వారి కుటుం బ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ సాయం వారి జీవితాల్లో భరోసాను పెంచుతుందని పేర్కొన్నారు. సొంతింటిలో సంతోషంగా జీవించాలనే ప్రతి కుటుంబంకల ను నెరవే ర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇం దిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదా రుడికి ప్రభుత్వం అండగా నిలుస్తు ందని, ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా అవసరమైన సహకా రం అం దిస్తామని విజయరమణరావు తెలిపా రు. గ్రామా ల్లో మౌలిక వసతుల కల్పన తో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి పన్నాల రాములు, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యు లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 52 ఏళ్ల తర్వాత.. మళ్లీ ఒక్క చోటికి బాల్య స్నేహాలు

**నిన్నటి విద్యార్థులు.. నేటి మిత్రులు జ్ఞాపకాల జాతరగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**





**సుల్తానాబాద్, (సింగిడి):** కాలం మారింది.. జీవితా లు మారాయి.. వయసు పెరిగింది.. కానీ బాల్య స్నేహాల మాధుర్యం మా త్రం చెరిగిపోలేదు. ఏకంగా 52 ఏళ్ల తర్వాత ఒకే వేది కపై కలుసుకున్న సుల్తా నాబాద్ ప్రభుత్వ పా ఠశాల పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నె మరు వేసుకుంటూ చిన్ననాటి రోజుల్లోకి వెళ్లిపో యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కుంటూ, కౌగిలించుకుంటూ ఆనందాన్ని పంచుకు న్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ పాఠశాలలో 19 73-74 విద్యా సంవత్సరంలో పదో తరగతి చది విన పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మే ళనం మాజీ సర్పంచ్ ఐల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఐదు దశాబ్దాల త ర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలు సుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
**నిన్నటి జ్ఞాపకాలు.. నేటి ఆనందాలు...**
ఏళ్ల తరబడి ఎక్కడెక్కడో స్థిరపడిన మిత్రులు ఈ సమ్మేళనంతో మళ్లీ ఒక్క చోటికి చేరుకున్నారు. ఒకరినొకరు చూసిన వెంటనే 'నువ్వేనా!' అంటూ ఆత్మీయంగా పలకరించుకోవడం.. పాత స్నేహాన్ని గుర్తుచేసు కోవడం.. అప్పటి సరదా సంఘటనలను తలచు కుని నవ్వుకోవడం వంటి దృశ్యాలు ఫంక్షన్ హాల్‌లో సందడి నింపాయి. చదు వుకున్న రోజుల్లోని మధుర జ్ఞాపకాలు, గురువుల బోధన లు, పాఠశాలలో జరిగిన సరదా సంఘటనలు, అ ప్పటి స్నేహబంధాలను పరస్పరం పంచుకుం టూ పూర్వ విద్యార్థులు ఆనందంగా గడిపారు. కొంద రు పాత మిత్రులను చూసి భావోద్వేగానికి గురి కాగా.. మరికొందరు ఆనందంతో కన్నీళ్లు పెట్టు కున్నారు. 52 ఏళ్ల కాలాన్ని ఒక్కరోజులో చెరిపే సినట్టుగా బాల్యస్నేహం మరోసారి సజీవమైంది.
**పాఠశాల.. గురువులు.. స్నేహితులు.. మరువలేని బంధం..**
ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుం ట విజయరమణారావు పూర్వ విద్యార్థులను అ భినందించారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగి నా తాము చదువుకున్న పాఠశాలను, విద్యను అందించిన గురువులను, బాల్య స్నేహితులను మరచి పోకుండా ఇలా ఒక్కచోట చేరడం అభినందనీయమన్నారు. ఇలాంటి సమ్మేళనాలు పాత జ్ఞాపకాలను సజీవంగా ఉంచడంతో పాటు తరత రాలకు స్నేహ బంధాల విలువను తెలియజేస్తా యని పేర్కొన్నారు.
**స్నేహానికి వయసు లేదు.. కాలంతోనూ చెరిగిపోదు...**
ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులకు కేవలం ఒక కలయికగా కాకుండా ఐదు దశాబ్దాల స్నే హబంధానికి పండుగగా మారింది. అప్పట్లో కలిసి చదివిన వారు.. నేడు వేర్వేరు రంగాల్లో స్థిరపడి నా తమ స్నేహం మాత్రం అలాగే ఉందని నిరూపించారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి ఆత్మీయ స మ్మేళనాలను క్రమం తప్పకుండా నిర్వహిం చాలని పూర్వ విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీ ఐల రమేష్, మహ మ్మద్ అలీ, రవీందర్ రావు, శ్యామ్, బి .కిషన్, ఎ. శివప్రసాద్ ,కొమురవెల్లి అంజన్న, రాజేశం, శ్రీనివా స చారి, రఫీ, పెరిక రామచంద్రారెడ్డి, రిటైర్డ్ తాసి ల్దార్ లు భారతదేవీ, ఐల వనజాక్షితో పాటు పలువురు, పూర్వ విద్యార్థులు, తదితరులు పా ల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెత్త కాదు.. చేతికందే విలువైన సంపద!

**వ్యర్థాల విభజనపై అవగాహనకు ఎన్‌టిపిసి రామగుండం శ్రీకారం**





**రామగుండం, (సింగిడి):** పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన టౌన్‌షిప్ నిర్మాణమే లక్ష్యంగా ఎన్‌టీపీసీ రామగుండం పర్యావరణ నిర్వహణ విభాగం (EMG) మరో కీలక కార్యక్రమాన్ని చేపట్టింది. వ్యర్థాల ను బాధ్యతగా నిర్వహించడంతో పాటు వాటిలోని పునర్వినియోగ విలువను ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. టౌన్‌షిప్‌లో చెత్త సేకరణ సిబ్బందికి ప్రత్యేకంగా వ్యర్థాల వేర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి, పునర్వినియోగ వ్యర్థాలను సరైన విధంగా వేరు చేయడం, సేకరణ సమయంలో సురక్షితంగా నిర్వహించడం, రవాణాలోనూ అదే విధానాన్ని కొనసాగించడం వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పునర్వినియోగానికి అనువైన వ్యర్థాలను సరైన మార్గంలో రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించేలా సూచనలు చేశారు. వ్యర్థమే ఆదాయ వనరు.. "వేస్ట్ టు వ్యాల్యూ" కార్యక్రమం, అనంతరం EMG విభాగం, గౌతమీనగర్‌లోని DRCC సహకారంతో టౌన్‌షిప్ నివాసితుల కోసం "Waste to Value - Earn from Waste" కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇంటి వద్దే వ్యర్థాలను వేరు చేసి, పునర్వినియోగానికి అనువైన వాటిని కార్యక్రమానికి తీసుకురావాలని నివాసితులకు సూచించారు. ఈ సందర్భంగా పేపర్, కార్డ్‌బోర్డ్, ప్లాస్టిక్, ఇనుము తదితర లోహాలు, గాజు వంటి పొడి వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్‌కు పంపే విధానాన్ని వివరించారు. చెత్తగా భావించే వ్యర్థాలను సక్రమంగా వేరు చేస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక ప్రయోజనం కూడా పొందవచ్చని అవగాహన కల్పించారు. టౌన్‌షిప్ నివాసితులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ వద్ద ఉన్న పునర్వినియోగ వ్యర్థాలను అందించారు. ఇంటి నుంచే వ్యర్థాల వేర్పాటు.. రీసైక్లింగ్‌కు ప్రాధాన్యం.. పరిశుభ్రమైన పరిసరాలే లక్ష్యం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా విస్తృతంగా తీసుకెళ్లారు. పర్యావరణ పరిరక్షణ, రీసైక్లింగ్, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తూ క్లీన్, గ్రీన్, వేస్ట్ ఫ్రీ టౌన్‌షిప్ దిశగా ఎన్‌టీపీసీ రామగుండం చేస్తున్న కృషికి ఈ కార్యక్రమం మరో ముందడుగుగా నిలిచింది.

# తుపాకీ తూటాకు తలవంచని దొడ్డి కొమురయ్య.. తెరపైకి తెలంగాణ వీరగాథ!

**రైతాంగ హక్కుల కోసం ప్రాణాలర్పించిన తొలి అమరుడి పోరాటానికి సినీ అక్షర రూపం ప్రజల భాగస్వామ్యంతో ప్రతిష్ఠాత్మక నిర్మాణం రూ.10 వేలతో సహనిర్మాతగా చారిత్రక అవకాశానికి పిలుపు**





**గోదావరిఖని, (సింగిడి):** తెలంగాణ నేలపై పీడిత ప్రజల హక్కుల కోసం సాగిన పోరాటానికి తన ప్రాణాన్నే అర్పించిన వీరుడు దొడ్డి కొమురయ్య. ఆయన త్యాగం, ధైర్యం, పోరాట స్ఫూర్తి ఇప్పుడు వెండితెరపై కొత్త రూపంలో ఆవిష్కృతం కానుంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన కొమురయ్య జీవితం ఆధారంగా ప్రతిష్ఠాత్మక చిత్ర నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. చరిత్రను మళ్లీ కళ్లముందుకు తెచ్చే ప్రయత్నం, ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో, సేనాధిపతి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. కేవలం ఒక వీరుడి జీవితకథగా కాకుండా.. నాటి తెలంగాణలో నెలకొన్న సామాజిక, రాజకీయ పరిస్థితులు, రైతులు ఎదుర్కొన్న అణచివేత, భూస్వామ్య దోపిడీ, ప్రజల్లో పెల్లుబికిన తిరుగుబాటు చైతన్యాన్ని ప్రతిబింబించేలా చిత్రాన్ని రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఒక్కత్యాగం.. ఉద్యమానికి మహా స్ఫూర్తి, ప్రజల హక్కుల కోసం కొమురయ్య సాగించిన పోరాటం, ఆయనలోని తెగువ, నిబద్ధత, నిర్భయత్వం ఈ చిత్రానికి ప్రధాన ఇతివృత్తంగా నిలవనున్నాయి. అన్యాయాన్ని ఎదిరించిన ఒక సాధారణ రైతు ఎలా ఉద్యమానికి ప్రతీకగా మారాడో.. ఆయన అమరత్వం తెలంగాణ ప్రజా పోరాటానికి ఎలా స్ఫూర్తినిచ్చిందో శక్తివంతమైన దృశ్యాలతో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ప్రజల చేతుల్లోనే చరిత్ర నిర్మాణం ఈ చిత్ర నిర్మాణాన్ని ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులు నిర్ణయించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ చిత్రంలో భాగస్వాములు కావాలనుకునే వారు రూ. 10 వేలతో సహనిర్మాతలుగా చేరే అవకాశం కల్పించారు. తెలంగాణ చరిత్రలోని కీలక పోరాట ఘట్టాన్ని భవిష్యత్ తరాలకు అందించే ఈ ప్రయత్నంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
**సహజత్వానికి పెద్దపీట**
సేనాధిపతి దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో నాటి తెలంగాణ వాతావరణాన్ని సహజత్వంతో తెరపైకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. అప్పటి గ్రామీణ జీవనం, రైతుల పరిస్థితులు, దోపిడీ వ్యవస్థ, ప్రజా ఉద్యమాల వాతావరణాన్ని వాస్తవికతకు దగ్గరగా చూపించేలా చిత్ర నిర్మాణం సాగనున్నట్లు తెలిపారు.
**కొమురయ్య త్యాగం.. తరతరాలకు స్ఫూర్తి**
చరిత్ర పుటల్లో ఒక పేరుగా మాత్రమే కాకుండా.. నేటి తరానికి స్ఫూర్తినిచ్చే పోరాట ప్రతీకగా కొమురయ్యను పరిచయం చేయడమే చిత్ర బృందం లక్ష్యంగా పేర్కొంది. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను వెండితెరపై దృశ్యరూపంలో భద్రపరిచే ఈ చిత్రం భవిష్యత్ తరాలకు ఒక చారిత్రక జ్ఞాపకంగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సహనిర్మాతలు గంట శంకర్, కాసర్ల రాజు రెడ్డి, శంకర్ గౌడ్, గోకుల రాజిరెడ్డి, రాదండి బాలయ్య, మాతాంగి శ్రీనివాసరావు, ఆర్ల మల్లేష్, సాంబయ్య, దేవ భారతి, బోదాసు రజిత, జ్యోతి పాల్గొన్నారు.

# బిర్యానీ సెంటర్ లో రణరంగం.. యువకుల హల్ చల్

**సీసాలతో దాడి.. ఒకరికి గాయాలు శ్రీరాంపూర్ లో మరోసారి శాంతి భద్రతలపై ప్రశ్నలు!**



**మంచిర్యాల, (సింగిడి):** కడుపు నింపుకు నేందుకు వచ్చిన చోట.. క్షణిక ఆవేశం రక్తం చిందిం చింది. చిన్నపాటి విషయంగా మొదలైన మాటా మాటా చివరకు యువకుల మధ్య ఘర్షణకు దారితీసింది. బిర్యానీ సెంటర్‌లో పెరుగు అడిగిన వ్యవహారం ఇద్దరు యువకుల మధ్య వివాదానికి కారణమై, కూల్ డ్రింక్స్ సీసాలతో దాడి చేసుకునే వరకు వెళ్లింది. ఈ ఘటనలో ఒకరికి గాయాలైనట్లు తెలిసింది.
**పెరుగు అడగడమే పాపమైందా?**
శ్రీరాంపూర్ బస్టాండ్ ప్రాంతంలోని ఓ బిర్యానీ సెంటర్‌లో ఇద్దరు యువకులు పెరుగు కావాలని అక్కడి యజమానిని కాకుండా ఓ కస్టమర్‌ను అడిగారు. ఈ విషయంలో మాటామాటా పెరగడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి అదుపు తప్పడంతో ఒకరిపై మరొకరు దాడికి దిగారు. అక్కడ ఉన్న కూల్ డ్రింక్స్ సీసాలను తీసుకుని కొట్టుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.
**క్షణిక ఆవేశం.. గాయాల వేదన...**
ఏం జరిగిందో పూర్తిగా అర్థం చేసుకునేలోపే గొడవ తీవ్రరూపం దాల్చింది. ఆవేశంలో చేసిన దాడి కారణంగా ఒక యువకుడికి గాయాలైనట్లు సమాచారం. కాసేపటి క్రితం వరకు బిర్యానీ తింటూ ప్రశాంతంగా ఉన్న ప్రదేశం ఒక్కసారిగా ఘర్షణతో భయానకంగా మారింది. చుట్టుపక్కల ఉన్న కస్టమర్లు, స్థానికులు ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు. పెరుగు విషయంలో తలెత్తిన చిన్న వివాదాన్ని మాట్లాడుకుని పరిష్కరించుకోవచ్చు. కానీ పరస్పర ఆవేశం పరిస్థితిని దాడుల దిశగా నడిపింది. ఒక్క క్షణం కోపం.. కుటుంబానికి రోజుల తరబడి ఆందోళన. గాయపడిన వ్యక్తికి చికిత్స అవసరం కావడంతోపాటు, ఘటనపై పోలీసుల దృష్టి పడింది.
**బస్టాండ్ ప్రాంతంలో భద్రతపై ప్రశ్నలు...**
శ్రీరాంపూర్ బస్టాండ్ ప్రాంతం నిత్యం ప్రయాణికులు, చిరు వ్యాపారులు, హోటళ్లు, బిర్యానీ సెంటర్లతో రద్దీగా ఉంటుంది. అలాంటి ప్రాంతంలో యువకులు సీసాలతో పరస్పరం దాడి చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. చిన్నపాటి గొడవలు పెద్ద ప్రమాదాలకు దారితీయకుండా పోలీసులు నిఘా పెంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
**పెరుగు కోసం అడిగిన మాట.. గొడవకు దారి తీసింది.**
**గొడవ.. సీసాలతో దాడికి దారితీసింది.**
**దాడి.. గాయాలకు కారణమైంది.**
చిన్న విషయానికే సహనం కోల్పోతే పరిణామాలు ఎంత తీవ్రంగా ఉంటాయో ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. యువత క్షణిక ఆవేశానికి లోనుకాకుండా సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. వివాదం ఎదురైతే చట్టాన్ని ఆశ్రయించాలి తప్ప.. చేతిలో ఉన్న వస్తువులతో దాడులకు దిగడం పరిష్కారం కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.
**ఆవేశానికి అడ్డుకట్ట ఏది?..**
యువత చిన్న విషయాలకే సహనం కోల్పోవడం.. పరస్పరం దూషణలకు దిగడం.. ఆ వెంటనే భౌతిక దాడులకు పాల్పడటం ఆందోళన కలిగించే పరిణామం గా స్థానికులు పేర్కొంటున్నారు. క్షణిక ఆవేశంలో జరిగే దాడులు బాధితుల కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఒకరి గాయం వెనుక ఓ కుటుంబం ఆందోళన ఉంటుంది. ఓ చిన్న గొడవ.. పిల్లలు, తల్లిదం డ్రులు, కుటుంబ సభ్యులపై మానసిక వేదనను మిగుల్చు తుంది.
**నిఘా పెంచాలంటున్న ప్రజలు**
ప్రధాన కూడళ్లు, బస్టాండ్ ప్రాంతం, స్టేడియం తదితర రద్దీ ప్రాంతాల్లో పోలీసుల నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు. యువతలో పెరుగుతున్న ఆవేశపూరిత ధోరణికి అడ్డుకట్ట వేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, వివాదాలు తలెత్తినప్పుడు వెంటనే జోక్యం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. శాంతియుత వాతావరణానికి పేరున్న శ్రీరాంపూర్‌లో వరుస ఘర్షణలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# వార్డు అభివృద్ధిలో పరుగులు

**12వ వార్డు లో వెలుగులు స్వప్న కాలనీ, ఐపీఎస్ స్కూల్ దారిలో కొత్త విద్యుత్ స్తంభాలు కౌన్సిలర్ అమీరి శెట్టి శ్రావణి రాకేష్**





**సుల్తానాబాద్, (సింగిడి):** సుల్తానాబాద్ మున్సిపాలిటీ 12వ వార్డు అభివృ ద్ధిలో భాగంగా మరో ముందడుగు పడింది. స్వప్న కాలనీలోని రాజమాత గుడి సమీప ంలో, అలాగే ఐపీఎస్ స్కూల్‌కు వెళ్లే మార్గంలో నూతన విద్యు త్ దీపాల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ స్తం భాలను ఆదివారం ఏర్పాటు చేయించారు. దీంతో ఆయా ప్రాంతాల్లోరాత్రివేళల్లో ప్రజలు, విద్యార్థులు, వాహనదారులకు మెరుగైన వెలుతురు అందుబా టులోకి రానుంది. పెద్దపల్లి నియోజకవర్గ అభివృ ద్ధి ప్రదాత, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు (విజ్జన్న) ఆశీస్సులతో వి ద్యుత్ స్తంభాల ఏర్పాటు చేపట్టినట్లు 12వ వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి-- రాకేష్ తెలిపారు. వార్డు ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్‌లకు శ్రావణి-రాకేష్ కృతజ్ఞ తలు తెలిపారు. వార్డు అభివృద్ధికి ప్రజల సహకా రంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, చకిల ం మారుతి, దొడ్ల సందీ ప్, ఎండీ నయీమ్, చైతన్య, బాపు శెట్టి, వేణు, రాజయ్య, అనిల్, గర్రెపల్లి రాకేష్ పాల్గొ న్నారు.

# రణబాలి టీజర్ పనుల్లో స్పీడ్ పెంచిన మేకర్స్..



## విజయ్ వర్క్ కంప్లీట్

యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రణబాలి' చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. రష్మిక మందన్న హీరోయిన్‌గా కనిపించనున్న ఈ చిత్రానికి రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను అక్టోబర్ 16న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మూవీ టీమ్ ప్రమోషన్ల జోరును పెంచే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మరికొన్ని రోజుల్లోనే టీజర్‌ను విడుదల చేయబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, మూవీ టీమ్ టీజర్ పనులను ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే విజయ్ దేవరకొండ తన వర్షన్ డబ్బింగ్‌ను కూడా పూర్తి చేసినట్లు సమాచారం. అన్ని అనుకున్నట్లు జరిగితే మరికొన్ని రోజుల్లోనే టీజర్ విడుదలకు సంబంధించిన అప్‌డేట్ రానున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా నుంచి ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇక టీజర్ కూడా అదే స్థాయిలో ఉంటే ఈ అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


# తెల్ల కాగితం విడుదల తేదీ ఫిక్స్




'కోర్ట్', 'బ్యాండ్ మేళం' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ యాక్టర్ హర్ష్ రోషన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'తెల్ల కాగితం'. యంగ్ బ్యూటీ నక్షత్ర హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి రమేష్ బండ్రెడ్డి దర్శకత్వం వహిస్తు న్నారు. అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మలపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటిం చారు. 'తెల్ల కాగితం' చిత్రాన్ని అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురా నున్నట్లు వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో వర్షం కురుస్తున్న సమ యంలో హర్ష్ రోషన్ తనతో పాటు నక్షత్రపై వర్షం పడకుండా అరిటాకు ను అడ్డంగా ఉంచాడు. పోస్టర్‌లో హీరోహీరోయిన్లు ఇద్దరూ బ్యాగ్స్ వేసుకుని కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌ను బట్టి చూస్తే 'తెల్ల కాగితం' కాలేజీ లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంగా తెలుస్తోంది. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. హర్ష్ రోషన్, నక్షత్ర జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. అక్టోబర్ 2న థియేటర్లలో విడుదల కానున్న 'తెల్ల కాగితం' ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి.

## యశ్ 'టాక్సిక్'కు స్టార్ హీరో సపోర్ట్..

రాకింగ్ స్టార్ యశ్ నటించిన తాజా చిత్రం 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద కొంత నెగిటివ్ టాక్‌ను, విమర్శలను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కన్నడ చిత్ర పరిశ్రమ యశ్‌కు మద్దతుగా నిలుస్తోంది. తాజాగా 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ యశ్ పడిన కష్టాన్ని, ఆయన ఎంచుకున్న దారిని మనస్ఫూర్తిగా ప్రశంసించారు. ఒక ఆలోచనను కథగా మార్చి, దానిని తెరపైకి తీసుకురావడం వెనుక ఎంతో భారీ శ్రమ దాగి ఉంటుందని రిషబ్ పేర్కొన్నారు. ఈ సినిమాను ఒక సాహసోపేత మైన ప్రయోగంగా అభివర్ణించారు.







సినిమా సింగిడి Cinma Singidi

సోమవారం 31-8-2026

# అప్పుడు గర్వం తలకెక్కింది..

## 'ఇలాగైతే ఇండస్ట్రీలో కష్టమే' అన్నారు: నమిత

కెరీర్ తొలినాళ్లలో వరుస సినిమాలతో తనకొచ్చిన పేరు, ప్రఖ్యాతుల కారణంగా అహంకారం, తలకెక్కి నష్టపోయినట్లు ఒకప్పటి క్రేజీ హీరోయిన్ నమిత అభిప్రాయపడ్డారు. వరుస విజయాలు, మీడియా ఇచ్చిన ప్రాధాన్యం కారణంగా తన ప్రవర్తన అసాధారణంగా ఉండేదన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్‌కు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "నటిగా కెరీర్‌ను ప్రారంభించిన తొలిరోజుల్లో నాలో గర్వం ఉండేది. ఎవరినీ లెక్క చేసేదాన్ని కాదు. ఈ విషయమై చాలా నన్ను మంది హెచ్చరించారు. 'నువ్వు ఇలాంటి వైఖరే అనుసరిస్తే, ఇండస్ట్రీలో ఎక్కువ రోజులు కొనసాగలేవు' అన్నారు. దీంతో నెమ్మదిగా నాలో మార్పు మొదలైంది. నా ప్రవర్తన కారణంగా సహనటులు, టెక్నీషియన్స్, జూనియర్ ఆర్టిస్టులు చాలా ఇబ్బంది పడ్డారట. ఒకరిద్దరు కాదు, చాలా మంది ఈ విషయాన్ని నాకు చెప్పారు" అని నమిత చెప్పుకొచ్చారు.

17ఏళ్ల వయసులో మిస్ సూరత్‌గా ఎంపికైన నమితను ఆ తర్వాత మిస్ ఇండియా పోటీల్లో థర్డ్ రన్నరప్‌గా నిలిచారు. దీంతో వరుస సినిమా అవకాశాలు ఆమెను పలకరించాయి. తెలుగులో 'సొంతం'తో వెండితెరకు పరిచయమైన ఆమె తమిళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మరీ ముఖ్యంగా 2004-09 మధ్య స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగారు. ప్రభాస్ 'బిల్లా'లో గ్లామరస్‌రోల్‌లో మెరిశారు. 2010 తర్వాత అవకాశాలు తగ్గాయి. 2017లో తమిళ బిగ్‌బాస్ రియాల్టీ షోలో పాల్గొన్నారు. ఆ తర్వాత రాజకీయాల్లోనూ అడుగు పెట్టారు

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737